
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సంగారెడ్డి
20
గురువారం 17 ఆగస్టు 2017



మిషన్ భగీరథ పనుల్లో జాప్యం తగదు

- నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలి
- అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలి
- కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్

5



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాణిక్యరాజ్ కన్నన్

పరిశ్రమలు

పటాన్‌చెరు చుట్టు పక్కల, హైదరాబాద్ శివారులో ఏర్పాటు చేసిన పాషమైలారం, బొల్లారం, ఖాజిపల్లి, గడ్డపోతారం పారిశ్రామికవాడలు దేశంలోనే పేరుగాంచినవి. కానీ ఇక్కడి పరిశ్రమలంటేనే స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దఎత్తున కాలుష్యాన్ని వెదజల్లడంతో అల్లాడుతున్నారు. అయితే కాలుష్యకారక పరిశ్రమల చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత ప్రభుత్వం కాలుష్యరహితం వైపు మొగ్గు చూపుతోంది. నూతన ఇండస్ట్రియల్ పాలసీ టీఎస్ఐపాస్ ద్వారా పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే పర్యావరణహిత పరిశ్రమల ఏర్పాటుకు ముందడుగు వేస్తోంది.

పర్యావరణహితం



రింగ్ రోడ్డు చుట్టూ హరిత పరిశ్రమలు

- ఏకో ఫ్రెండ్లీ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ప్రభుత్వం మొగ్గు
- ఇప్పటికే సుల్తాన్‌పూర్‌లో మెడికల్ డివైజ్ పార్క్ ఏర్పాటు
- నందిగామలో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ ప్రారంభం
- కాలుష్యరహిత పరిశ్రమలపై ప్రజల హర్షం





నందిగామలో ఎలీప్ ఆధ్వర్యంలోని అబ్దుల్‌కలాం పారిశ్రామికవాడలో ఏర్పాటు చేసిన సోలార్ వీధి దీపాలు

5

కూలుతున్న బతుకులు

- చిద్రుప్ప గ్రామంలో వంద ఏళ్ల నాటి తాటి చెట్లు నరికివేత
- భూదందాకు తెరలేపిన రియల్టర్లు
- కూలిపోయిన చెట్లు 200
- గ్రామంలో మొత్తం 940 చెట్లు
- జీవనోపాధి పొందుతున్న 110 గీత కుటుంబాలు
- చెట్లను సంరక్షించాలంటున్న వృత్తిదారులు
- లేదంటే పోరాటానికి సిద్ధం: గీత సొసైటీ సభ్యులు
- తొలగింపుపై ఎక్సైజ్ అధికారుల సీరియస్

4



ఎక్స్‌కవేటర్‌తో కూల్చిన తాటిచెట్లు (ఫైల్)



నేటి నుంచి మీజిల్స్ రుబెల్లా టీకా

మీజిల్స్ రుబెల్లా టీకాను ప్రభుత్వం నేటి నుంచి ఉచితంగా పంపిణీ చేయనున్నది. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఎంఆర్ టీకా వేయనున్నారు. 17 నుంచి 25వ తేదీ వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వ్యాక్సిన్‌ను అందజేయనున్నది. జిల్లా వైద్యాధికారి మోజీరాం రాథోడ్ ఆధ్వర్యంలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాలు, సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీకాను అందజేస్తారు.

\- సంగారెడ్డి అర్బన్



మిరుదొడ్డిలో అసంపూర్తిగా ఉన్న పశువుల ఆసుపత్రి

నత్తనడకన

పశువుల ఆసుపత్రి నిర్మాణం

- ఏడాదైనా పూర్తికాని పనులు
- ఇబ్బందులు పడుతున్నరైతులు
- ఎమ్మెల్యే చొరవ చూపాలని విన్నపం
- అద్దె భవనంలో ఆసుపత్రి

మిరుదొడ్డి: శిథిలావస్థలో ఉన్న పశువుల ఆసుపత్రికి పంచాయతీరాజ్ ద్వారా సుమారు రూ.25లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. గత ఎడాది రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి 22-09-2016 రోజున పశువుల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. దీంతో కాంట్రాక్టర్ స్లాబ్ వరకు నిర్మించి వదిలేశారు. శాఖలో నిధులు పుష్కలంగా ఉన్న కాంట్రాక్టర్ మాత్రం తిరిగి పనులను ప్రారంభించకపోవడంతో ఆసుపత్రికి వచ్చే సిబ్బంది, రైతులు అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. పనులను ప్రారంభించి సంవత్సరం కావస్తున్న కూడా ఆసుపత్రి నిర్మాణం పూర్తి కాకపోవడంపై ప్రజలు విమర్శిస్తున్నారు. ఆసుపత్రి పనులు పూర్తైయ్యే వరకు గ్రామంలో చిన్నపాటి అద్దె ఇంట్లో ఆసుపత్రిని కొనసాగిస్తున్నారు. అక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడం వలన పశువైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి చొరవతీసుకుని ఆసుపత్రి పనులను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఎమ్మెల్యే చేతుల మిదుగా ప్రారంభమైన శిలాఫలకం

ఆసుపత్రి పనులను త్వరితగతిన పూర్తిచేయాలి



-పశువైద్యాధికారి దీప్తి

పశువుల ఆసుపత్రి పనులను త్వరగతిన పూర్తి చేసి, సమస్య పరిష్కరించాలి. మధ్యలో అగిపోయిన పనులను తిరిగి ప్రారంభించాలి. అద్దె ఇంట్లో పశువుల ఆసుపత్రిని కొనసాగించడం వలన తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నాము.

త్వరలోనే పనులను ప్రారంభిస్తాం..

పశువుల ఆసుపత్రి పనులను త్వరలోనే ప్రారంభిస్తాము. అనివార్య కారణాల వలన నిర్మాణ పనులను నిలిచిపోయాయి. త్వరలోనే పశువుల ఆసుపత్రి నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకోస్తాము.

-పంచాయతీరాజ్ ఏఈ రామకృష్ణారెడ్డి

గ్రామీణ తపాలా సేవకుల

నిరవధిక సమ్మె

- డివిజన్‌లో 500 మంది ఉద్యోగులు
- అరకొర వేతనంతో జీవనం
- ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాల కరువు
- పెన్షన్ సౌకర్యం కూడా లేదు
- టార్గెట్ల పేరుతో అధికారుల వేధింపులు
- సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



సంగారెడ్డిలోని ప్రధాన తపాలా కార్యాలయంలో నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామీణ తపాల సేవకులు

సంగారెడ్డి రూరల్ : గ్రామీణ తపాలా ఉద్యోగులు సంగారెడ్డిలో ప్రధాన తపాల కార్యాలయం వద్ద బుధవారం నిరవధిక సమ్మె చేపట్టారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని తేల్చిచేప్పారు. కేంద్ర ప్రభుత్వ తపాల శాఖలో అఖిల భారత గ్రామీణ తపాల సేవకులుగా విధులు నిర్వహించే వారికి శ్రమకు తగ్గ ప్రతిఫలం లభించడం లేదని... కనీసం ఈఎస్ఐ. పీఎఫ్ సౌకర్యాలు లేక చాలిచాలని జీతంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తపాల శాఖలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్, డిస్పాచ్ ఏజెంట్స్, చేల్ క్యారియర్స్ మూడు విభాగాల్లో గ్రామీణ తపాల సేవకులు సేవలందిస్తారు. వీరిలో బీపిఎం సబ్ డివజన్‌లో విధులు నిర్వహిస్తుండగా, డిస్పాచ్ ఏజెంట్లు ఇంటింటికి తిరిగి ఉత్తరాలను అందిస్తారు. మేల్ కొరియర్స్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఉత్తరాలను సేకరించి కార్యాలయానికి చేరవేస్తారు. గ్రామీణ తపాల సేవకులు కేవలం ఉత్తరాలను అందించడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆసరా పించన్లు, జాతీయ ఉపాధి హామీ కూలీ డబ్బులను కూడా అందజేస్తున్నమన్నారు. వీటితో పాటు సుకన్య సమృద్ధి యోజన పథకంలో ఇంటింటికి తిరిగి ఖాతాలు తెరిపించడం, పుష్కరాల సమయంలో గోదావరి జలాలు విక్రయించడం, భద్రాచలం, తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చే ప్రసాదాలు, క్యాలెండర్లు, డైరీలు విక్రయించడం తదితర సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లుతున్న గ్రామీణ తపాల సేవకులకు కనీస వేతనాలు కూడా చెల్లించకుండా నెలకు నామమాత్రంగా రూ.6వేల నుంచి పది వేల వరకు మాత్రమే అందిస్తున్నాయన్నారు. దీంతో తమ కుటుంబాలు పస్తులుండాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు మూడు గంటల వరకు మాత్రమే పని చేయాలని నిబంధనలు ఉన్నా 8నుంచి 10 గంటల వరకు పని చేస్తున్నామని ఆయినా తమ సేవలను గుర్తించకుండా అధికారులు వేదింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తున్నారు. తమకు టార్గెట్లు విధించి అధికారులు వేధిస్తున్నారని, తమ టార్గెట్ పూర్తి కాని పక్షంలో వేతనాల్లో కోతలు విధిస్తున్నారని తెలిపారు. తమకు వచ్చేదే చాలీ చాలని వేతనాలని వాటిలో నుంచి టార్గెట్ పూర్తి కాలేదని జీతాల్లో నుంచి తీసుకోవడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు.

ఈఎస్ఐ. పీఎఫ్ సౌకర్యాలు లేవు...

తాము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తున్నా తమను పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ సేవలందిస్తున్న తపాల సేవకులకు వచ్చే జీతంలో నుంచి సగం బస్, ఆటో చార్జిలకే వెచ్చించాల్సి వస్తున్నదని ఆందోళన చెందుతున్నారు. అనారోగ్యానికి గురైె వైద్యం చేయించుకునేందుకు కూడా ఈఎస్ఐ సౌకర్యం లేదు కనీసం రిటైర్మెంట్ తరువాత పెన్షన్ కూడా చెల్లించరన్నారు. పీఎఫ్ సౌకర్యాలు ఉన్నా తమకు కొంత డబ్బులు అందుతాయని ధీమాగా ఉండేవారమని తమకు ఆ సౌలభ్యం కూడా లేకపోయిందని ఆవేదన చెందుతున్నారు. తపాల సేవకుల సమస్యలపై ప్రధాన మోదీ కమలేష్ చంద్ర కమిటీ వేయగా వారు సర్వే చేసి తక్కువ వేతనాలతో ఎక్కువ పని చేస్తున్నారని గ్రహించి తమ సమస్యలపై 424 పేజీల నివేదికను సమర్పించారని తెలిపారు. అయినా కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోలేదని, చేసేది లేక యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మె చెపట్టామని వారు తెలిపారు. ఇకనైనా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

తపాల ఉద్యోగుల డిమాండ్లు ఇవే...

- ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్‌పే కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలి.
- 8 గంటల పనితో సివిల్ సర్వెంటు హోదా కల్పించాలి.
- కాట్ ఢిల్లీ, చెన్నై బెంచ్ తీర్పులకనుగుణంగా జీడీఎస్‌లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి.
- టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను బలవంతం చేయడం, వేధించడం మానివేయాలి.
- ఉద్యోగ భద్రత కల్పించాలి, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు అందజేయాలి

సమ్మె విరమించేది లేదు



మా సమస్యలను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె యధావిధిగా కొనసాగుతుంది. తపాల సేవకులు మూడు గంటల వరకు సేవలందిచాలని నిబంధనలు ఉన్నా ఎనిమిది గంటలు పని చేస్తున్నాం. అయినా మా సేవలను గుర్తించడం లేదు. మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

-పి.సత్యనారాయణ,ఏఐజీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు

అధికారుల వేధింపులు ఆపాలి



టార్గెట్ల పేరుతో అధికారులు వేధింపులు నిలిపివేయాలి. అధికారుల వేధింపులను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొంటున్నాయి. కనీస వేతనాలు అమలు చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను అందించేందుకు మా సేవలను వినియోగించాలి.

-యూ.బస్వరాజ్, డివిజన్ కార్యదర్శి

మాకు న్యాయం చేయండి



మా సమస్యలు పరిష్కరించి న్యాయం చేయండి. జీతాలు సరిపోక పిల్లలు పస్తులుంటున్నారు. అనారోగ్యాలకు గురైతే ఆసుపత్రులకు వెళ్లాలంటే మాకు ఈఎస్ఐ కార్డు కూడా లేదు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలి. ఎనిమిది గంటలు పనిచేసేలా చూడాలి.

-టప్పు యాదమ్మ, తపాల సేవకురాలు

సెప్టెంబరు 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

ఉద్యోగపర్వం

- యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు



ఉపాధ్యాయులందరు సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి. వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. ప్రపంచ బ్యాంక్ ఆదేశానుసారం నూతన ఆర్థిక విధానాల అమలులో భాగంగా 2004 జనవరి 1 నుంచి ఆ నాటి ఎన్‌డీఏ ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానంతో ఉమ్మడి రాష్ట్రంలో లక్ష20వేల మంది ఉపాధ్యాయ ఉద్యోగుల కుటుంబాల భద్రత అగమ్యగోచరంగా మారింది. కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఇటీవల మృతిచెందిన రిటైరైన ఉపాధ్యాయ ఉద్యోగుల కుటుంబాలు గ్రాట్యూటి, పీఎఫ్ లేక, పెన్షన్ అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తాం. నల్ల బ్యాడ్జీలు ధరించి కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేపడుతాం. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తాం.

-నర్సాపూర్‌రూరల్

శ్రావణమాసంలో శుక్ర, మంగళవారాలకు ప్రత్యేకత

- మల్లికార్జున స్వామి ఆలయ పూజారి గంటంబొట్ల రవిప్రసాద్‌శర్మ

భక్తి



శ్రావణ మాసానికి ఎంతో విశిష్టత ఉంది. ప్రధానంగా ఈ మాసంలో వచ్చే శుక్ర, మంగళవారాలకు ప్రత్యేకస్థానం ఉంది. ఈ మాసం ఆడవాళ్లకు ఎంతో ముఖ్యమైంది. నాల్గు శుక్రవారాలు ఉదయం లేచి తలంటు స్నానం చేసి అమ్మవారిని పూజించాలి. ఇందులో రెండో శుక్రవారం చాలా ముఖ్యమైనది. శుక్లపక్ష పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం ఆ రోజు వరలక్ష్మీవ్రతం ఆచరిస్తారు. దీంతో లక్ష్మీదేవి కటాక్షం లభించి సకల సిరి సంపదలు, పుత్ర, సంతానాభివృద్ధి సుఖసంతోషాలు కల్గుతాయి. ఈ మాసంలో లక్ష్మీవ్రతం ఆచరిస్తే శుభప్రదం. మంగళవారాలు నోము ఆచరిస్తే సౌభాగ్యవంతులవుతారు. పసుపు, కుంకుమ కలకాలం నిలుస్తుంది. శ్రావణ మంగళవారం వ్రతాలు చేస్తే లక్ష్మీకటాక్షం కలిగి ఆరోగ్యవంతులుగా భర్త, పుత్రులతో చల్లగా ఉంటారు.

- కౌడిపల్లి

ట్రాక్టర్ ఢీ కొనడంతో మాజీ సర్పంచ్ మృతి



ట్రాక్టర్ ఢీ కొనడంతో మృతి చెందిన విఠల్‌గుప్త

నారాయణఖేడ్: ట్రాక్టర్ ఢీ కొనడంతో కల్హేర్ మండలం నాగ్‌ధర్ మాజీ సర్పంచ్ బెల్డి విఠల్ గుప్త (65) మృతి చెందారని స్థానిక ఎస్ఐ నరేందర్ బుధవారం తెలిపారు. నాగ్‌ధర్‌కు చెందిన మాజీ సర్పంచ్ విఠల్ గుప్త స్కూటీ పై నారాయణఖేడ్‌కు వస్తుండగా ఖాంజీపూర్ సమీపంలో వెనుక వైపు నుంచి ట్రాక్టర్ ఢీ కొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. విఠల్ 1988 లో ఏకగ్రీవంగా నాగ్‌ధర్ సర్పంచ్‌గా ఎన్నికయ్యారని, ఆయన 1993 వరకు సర్పంచ్‌గా సేవలు అందించారన్నారు. మృతుడి భార్య సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన భార్య, ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉన్నారన్నారు. డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ రాములుచిస్తీ, సర్పంచ్ సరస్వతి వెంకటేశం, ఎంపీటీసీ రాములు, మాజీ సర్పంచ్ రాములు, కిషన్‌రావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం కన్వీనర్ మాణిక్ ప్రభు, కల్హేర్ మండల సంఘం అధ్యక్షుడు మహేశ్వర్, ఆత్మ చైర్మన్ చీనూరి భాస్కర్ మాజీ సర్పంచ్ విఠల్ మృతి పై సంతాపం తెలిపారు.

డైట్‌సెట్‌లో సీటు రాలేదని విద్యార్థి ఆత్మహత్య

చేగుంట: డైట్‌సెట్‌లో సీటు రాలేదని మనస్తాపం చెంది కిరోసిన్ పోసుకొని విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో నిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసు కుంది. చేగుంట ఎస్ఐ సత్యనారాయణ తెలిపి న వివరాల ప్రకారం రెడ్డిపల్లికి చెందిన ముప్పి డి ఇందు(17) ఇటీవల ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని డైట్‌సెట్ పరీక్ష రాసింది. పాస్ కాక పోవడంతో మనస్తాపం చెందిన బాలిక బుధ వారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో కిరోసి న్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుండ్లమాచునూర్‌లో ఊరు కోళ్ల మృతి



మృతి చెందిన కోళ్లు

హత్నూర: మండల పరిధిలోని గుండ్లమాచునూర్ గ్రామానికి చెందిన ఎండీ.జలీల్ తాను పెంచుకుంటున్న సుమారు 15 ఊరు కోళ్లు ఒక్కసారిగా మృతి చెందాయి. కొంతకాలంగా ఇంటి ఎదుట ఉన్న కొద్దిపాటి స్థలంలో ఒక గది నిర్మించి అందులో ఊరు కోళ్లను పెంచుతున్నాడు. అయితే మంగళవారం సాయంత్రం నుంచి ఆ కోళ్లలో ఒక్కొక్కటిగా బుధవారం ఉదయం వరకు సుమారు 15వరకు మృతి చెందినట్లు ఆయన ఆందోళన చెందాడు. ఈ విషయమై పశుసంవర్ధక శాఖ అధికారులకు కూడా సమాచారం ఇచ్చామని తెలిపాడు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

చేర్యాల: మండలంలోని చుంచనకోట గ్రామానికి చెందిన బింగి అయిలయ్య వ్యవసాయబావి సమీపంలో గేదే ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందింది. బాధితుడు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. రోజువారీ వ్యవసాయపనులలో భాగంగా గేదెను బావి వద్ద గడ్డి మేస్తుండగా, పక్కనే ఉన్న సూర్న ఎల్లయ్య బావి మోటారువద్ద తాగునీటిని సేవిస్తుండగా, స్టార్టర్ వైరు తేలి ఉండటంతో షాక్‌కు గురై మృత్యువాత పడింది. దీంతో సుమారు రూ.40వేల నష్టంవాటిల్లిందని అయిలయ్య తెలిపారు. ఈవిషయమై ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ఫార్మాలో విద్యుదాఘాతంతో యువకుడి మృతి

- ‘ఎమ్మెసెన్’ యాజమాన్య నిర్లక్షం వల్లనే ఘటన
- తప్పించుకునే ప్రయత్నంలో యాజమాన్యం
- నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్

పటాన్‌చెరు రూరల్: పాశమైలారం ఎమ్మెసెన్ ఫార్మా పరిశ్రమలో బుధవారం జరిగిన ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు, బీడీఎల్ సీఐ వేణు గోపాల్‌రెడ్డి, మృతుడి సంబంధీకులు అందించిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రం, వైశాలి జిల్లా ఖతారా గ్రామానికి చెందిన ఉపేందర్ రాయ్ (38) పాశమైలారం ఎమ్మెసెన్ ఫార్మా పరిశ్రమలో ఓ సివిల్ కాంట్రాక్టర్ వద్ద పని చేస్తున్నాడు. బుధవారం ఉదయం విధి నిర్వహణలో వ్యాక్యూమ్ పంప్ వద్ద పని చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. యాజమాన్యం వెంటనే అతడిని ఇస్నాపూర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి అక్కడి నుంచి బీరంగూడలో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే అతడు మృతి చెందినట్టు డాక్టర్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న బీడీఎల్ పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఉపేందర్ రాయ్ మృతదేహం

పరిశ్రమ తీరుపై అన్నీ అనుమానాలే

మృతుడు పరిశ్రమకు చెందిన కార్మికుడు కాదని, సివిల్ కాంట్రాక్టర్ వద్ద పని చేస్తున్నాడని యాజమాన్యం చెబుతున్న తీరుపై అన్నీ అనుమానాలే వ్యక్తమవుతున్నాయి, పరిశ్రమ ఉద్యోగి కానప్పుడు అతడు పని చేస్తున్న ప్రదేశంలో విద్యుత్ సరఫరా ఉందని ముందే హెచ్చరించి, విద్యుత్ సరఫరా ఎందుకు నిలిపి వేయలేదని పాశమైలారం ఎంపీటీసీ శ్రీనివాస్ ప్రశ్నించారు. పరిశ్రమలో యాజమాన్యం నిర్లక్ష్యంతో మృతి చెందితే యాజమాన్యానికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. మృతుడి కుటుంబానికి 20 లక్షల రూపాయలు చెల్లించాలని ఆయన డిమండ్ చేసారు. కాగా విద్యుదాఘాతంతో మృతి చెందితే కావాలనే ఆస్పత్రికి తరలించి మృతదేహాన్ని బయటకు తేవటానికే యాజమాన్యం హైడ్రామా ఆడిందని బంధువులు ఆరోపించగా అతడి ప్రాణాలు కాపాడటానికే వెంటనే ఆస్పత్రికి తరలించామని యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. యాజమాన్య తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నందున మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించకుంటే ఊరుకోమని స్థానిక నేతలు తెలిపారు.

గంజాయి తోటలపై పోలీసు దాడులు

- రూ.5 లక్షల విలువ చేసే 2 వేల మొక్కలు ధ్వంసం

కంగ్టి: నమ్మదగిన సమాచారం మేరకు గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా సాగు చేస్తున్న గంజాయి తోటపై దాడులు నిర్వహించి రూ.5 లక్షలు విలువ చేసే 2 వేల గంజాయి మొక్కలను ధ్వంసం చేసినట్లు కంగ్టి సీఐ తిరుపతి యాదవ్ తెలిపారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని ఎన్కెమురి గ్రామ శివారులో మనూరు మండలం ఇరక్‌పల్లి తండాకు చెందిన రాథోడ్ మారుతి, రాథోడ్ మారోనిబాయి కందిలో అంతర పంటగా 18 గుంటల విస్తీర్ణంలో 2 వేల గంజాయి మొక్కలు సాగు చేశారన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో కలసి బుధవారం దాడులు చేసి రూ.5 లక్షల విలువ చేసే గంజాయి మొక్కలను ధ్వంసం చేశామన్నారు. నిందితులు మారుతి, మారోనిబాయిపై కేసు నమోదు చేశామని సీఐ తిరుపతి యాదవ్ తెలిపారు.



గంజాయి పంటను ధ్వంసం చేస్తున్న సీఐ

జాతీయ జెండాకు అవమానం

- కట్కూర్ పాఠశాలలో అవనతం చేయని సిబ్బంది
- హెచ్‌ఎంపై గ్రామస్థుల మండిపాటు

అక్కన్నపేట: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న అక్కన్నపేట మండలం కట్కూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అయితే.. సూర్యాస్తమయానికి ముందే జాతీయ జెండాను అవనతం చేయాల్సి ఉండగా, మరుసటి రోజు ఉదయం 9.30 గంటల వరకు పట్టించుకోలేదు. దీంతో గ్రామస్థులు హెచ్‌ఎం లక్ష్మారెడ్డిపై మండిపడ్డారు. ఉదయం 9.30 గంటలైనా పాఠశాలకు ఎవరూ రాకపోవడంతో స్థానికులే జాతీయ జెండా అవనతం చేసేందుకు వచ్చారు. అదే సమయంలో హెచ్‌ఎం పాఠశాలకు వచ్చి జెండాను దించారు. ఇప్పటి వరకు జెండాను ఎందుకు దించలేదని ప్రశ్నించిన వారిపైనే హెచ్‌ఎం అసహనం వ్యక్తం చేశారని గ్రామస్థులు తెలిపారు. కట్కూర్ సర్పంచ్ బడుగు రాంచంద్రం ‘ఆంధ్రజ్యోతి’తో మాట్లాడుతూ జాతీయ జెండాను అవమానపర్చిన హెచ్‌ఎం లక్ష్మారెడ్డిపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



బుధవారం ఉదయం వరకు అవనతం కాని జెండా

‘సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి’

చేర్యాల: సర్దార్ సర్వాయి పాపన్న జయంత్యుత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని గౌడ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు ముత్యం నర్సింహులు, మండలాధ్యక్షుడు మేరుగు కృష్ణ, ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రాజు డిమాండ్ చేశారు. బుధవారం కొమురవెల్లి మండల కేంద్రంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. బహుజనుల అభ్యున్నతికోసం పోరాటం చేసిన మహనీయుడి త్యాగాన్ని గుర్తించాలన్నారు. సర్వాయి పాపన్న పోరాట పటిమను గుర్తించిన బ్రిటిష్ పాలకులు లండన్‌లో అల్బర్ట్ మ్యూజియంలో స్మారక విగ్రహాన్ని ఏర్పాటుచేసినా మన పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. అన్ని వర్గాల మనోభావాలను కాపాడేందుకు కృషిచేస్తున్న ప్రభుత్వం పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలన్నారు.

కూలుతున్న బతుకులు

- చిద్రుప్ప గ్రామంలో వంద ఏళ్ల నాటి తాటి చెట్ల నరికివేత
- రియల్ వ్యాపారానికి తెరలేపిన భూబకాసురులు
- నేల కూల్చిన 200 చెట్లు
- గ్రామంలో మొత్తం 940 చెట్లు
- జీవనోపాధి పొందుతున్న 110 గీత కుటుంబాలు
- వాటిని సంరక్షించాలంటున్న వృత్తిదారులు
- లేదంటే పోరాటానికి సిద్ధం
- చెట్ల తొలగింపుపై ఎక్సైజ్ అధికారుల సీరియస్

కంది : గీత వృత్తితో కుటుంబాలను పోషించుకుంటున్నా వారిని భూబకాసురులు కబళిస్తున్నారు. జీవనోపాధి లేకుండా చేసి వారు మాత్రం కోట్లు గడించే ప్రయత్నంలో ఉన్నారు. ఏకంగా 74 ఎకరాల్లో ఉన్న 200 తాటి చెట్లను నరికివేయించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. వంద ఏళ్లకు పైబడిన తాటి చెట్లను ఎక్సైజ్ అధికారుల అనుమతి లేకుండా తొలగించి కల్లు వృత్తినే నమ్ముకుని ఉన్న వృత్తిదారుల నోటికాడి ముద్దను లాగిపారేశారు. ఫలితంగా చిద్రుప్ప గ్రామ గీత సొసైటీ సభ్యులు జీవనోపాధి కోల్పోయి రోడ్డుమీదకు వచ్చే పరిస్థితి నెలకొన్నది.

సంగారెడ్డి జిల్లా కంది మండలం చిద్రుప్ప గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 81 నుంచి 115 వరకు (15నెంబర్లు ఉన్నాయి) 74 ఎకరాల పట్టా భూమిలో 940 చెట్లకు గాను 565 తాటి చెట్లు, 375 ఈత చెట్లు ఉన్నాయి. రహదారికి పక్కనే చెట్లు ఉండడంతో గీత కార్మికులు కల్లు గీసి అక్కడే అమ్మకాలు సాగిస్తున్నారు. వంశపారంపర్యంగా కల్లు వృత్తిని నమ్ముకుని సుమారు 110 గీత కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఓ రియల్టర్ ఆ భూమిని కొనుగోలు చేసి రియల్ వ్యాపారానికి తెరలేపాడు. ఈ నేపథ్యంలో అక్కడున్న సుమారు 200 తాటి చెట్లను ఎలాంటి అనుమతి లేకుండానే జేసీబీలతో తొలగించే పని మొదలుపెట్టారు. విషయం తెలుసుకున్న చిద్రుప్ప గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, గ్రామస్థులు గొడవపడ్డారు. తాటి చెట్ల తొలగింపును ఆపాలంటూ ఆందోళనకు దిగడంతో ఎక్సైజ్ అధికారులు రంగంలోకి దిగారు.



నేల కూల్చిన తాటి చెట్లను పరిశీలిస్తున్న చిద్రుప్ప గ్రామ గీత సొసైటీ సభ్యులు

ఇద్దరి అరెస్టు.. రెండు ఎక్స్‌కవేటర్ల సీజ్

విషయం కాస్త ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారుల దృష్టికి వెళ్లడంతో సీఐ లక్ష్మణ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కబెట్టిన విషయం తెలిసిందే. అనుమతి లేకుండా తాటి చెట్లను నరికివేస్తున్న రెండు ఎక్స్‌కవేటర్లను మరుసటి రోజు సీజ్ చేసి ఇద్దరు డ్రైవర్లను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్టు సీఐ లక్ష్మణ్ తెలిపారు. 74 ఎకరాల భూమిలో సుమారు 10 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉన్నట్టు సొసైటీ సభ్యులు ఆరోపించడంతో సమగ్ర సర్వే నిర్వహించేందుకు రెవెన్యూ అధికారులు ఆరా తీస్తున్నట్టు తెలిసింది.

1960లో సొసైటీ

చిద్రుప్ప గీతా పారిశ్రామిక సహకార సొసైటీ 1960వ సంవత్సరంలో ఏర్పడింది. అప్పటి నుంచి గీత వృత్తిదారుల్లోని స్థానిక సొసైటీ సభ్యులకు మాత్రమే కల్లు విక్రయాలపై అధికారులు అనుమతులు ఇస్తూ వచ్చారు. ఈ సొసైటీ కింద 940 చెట్లు ఉన్నాయి. ఒక్కో చెట్టుకు రూ.200 చొప్పున పట్టాదారులకు చెల్లిస్తూ టాక్స్ కింద ఎక్సైజ్ శాఖకు రూ.115 చెల్లిస్తున్నారు. 57 ఏళ్లుగా సభ్యులందరూ సమైఖ్య భావంతో కల్లువృత్తిని చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారు. తీరా ఇప్పుడు రియల్ వ్యాపారం పుణ్యమా అని ఆయా కుటుంబాల్లో ఆందోళన నెలకొన్నది. సంబంధిత అధికారులకు కానీ సొసైటీకి గాని ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తాటి చెట్ల తొలగించడంతో గీత వృత్తిదారులకు అయోమయ పరిస్థితులు తెచ్చిపెట్టాయి. అయితే చెట్ల పెంపకం ఉన్న చోట పట్టాదారులకు ఇబ్బందికర పరిస్థితులు తలెత్తితే ఎక్సైజ్ అధికారుల అనుమతితో వాటిని తొలగించాల్సి ఉంటుంది.

ప్రభుత్వ భూమిని కప్పేశారు



74 ఎకరాల ముసుగులో సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని గంప కింద కోడిని కప్పినట్టు కప్పేశారు. 200 తాటి చెట్లను అక్రమంగా తొలగించారు. మిగిలిన చెట్లనైనా కాపాడి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలి. అందు లో ఈత, తాటి చెట్టను పెంచాలి.

– శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ అధ్యక్షుడు

వంశపారంపర్యంగా



గీత వృత్తి వంశపారంపర్యంగా వస్తున్నది. 1960లో ఏర్పడిన సొసైటీ స్థానిక సభ్యులకు తప్ప ఎవరికీ ఈదులను అప్పగించలేదు. 200 చెట్లను కూల్చారు. మిగిలిన వాటిని కూడా తొలగిస్తే మా కుటుంబాలు పస్తులుండాల్సిందే. ఇప్పటికైన అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి.

– నర్సింహాగౌడ్, మాజీ సర్పంచ్

ముక్కిడి వాణికుంట కబ్జా



పట్టాభూమికి అనుకుని ఉన్న ముక్కిడివాణి కుంట కూడా కబ్జా చేస్తున్నారు. కుంటలోని మట్టినంతా తీసి రియల్ వ్యాపారానికి వాడుకునేందుకు ఒకచోట డంప్ చేశారు. నరికిన చెట్లను కుప్పలు కుప్పలుగా పారేసి తగల బెట్టారు. చెట్లను నరికి వేసిన వారిని చట్టపరంగా శిక్షించాలి.

– రాజేశ్వర్‌గౌడ్, సొసైటీ సభ్యుడు

పోరాటానికి సిద్ధం



గౌడలకు న్యాయం జరిగేంత వరకు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాం. గీత వృత్తిని నీరుగార్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొడతాం. చిద్రుప్ప సొసైటీ సభ్యుల కుటుంబాలు రోడ్డు పాలు కాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి.

– మహేశ్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు

వృత్తినే నమ్ముకుని బతుకుతున్నాం



చిద్రుప్ప గౌడ కులస్థుల్లో 90శాతం మంది వృత్తిని నమ్ముకుని బతుకుతున్నాం. వందేళ్లకు పైబడిన చెట్లను నరికి వేయడం వల్ల తీవ్రంగా నష్టపోయాం. ఒక చెట్టు ఎదగడానికి కనీసం పదేళ్లు పడుతుంది. రియల్ వ్యాపారంతో జీవనోపాధి కోల్పోతున్నాం. అధికారులు స్పందించి న్యాయం చేయాలి.

– తాళ్ల నగేశ్‌గౌడ్, సొసైటీ సభ్యుడు

విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్లు

- జోరుగా తాగునీటి వ్యాపారం
- నిబంధనలకు తూట్లు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

సంగారెడ్డి టౌన్ : ప్రజల తాగునీటి కష్టాలను ఆసరా చేసుకొని కొందరు తాగునీటి వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నారు. ఆయా మున్సిపాలిటీల్లో నల్లాల ద్వారా సరఫరా అవుతున్న నీరు కలుషితమైందన్న భావనతో ప్రజలు శ్రేష్టమైన నీటి కోసం ప్రైవేట్ వాటర్ ప్లాంట్లను ఆశ్రయిస్తున్నారు. కొంతమంది వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసుకొని అరకొరగా శుద్ధిచేసిన నీటిని అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలోని సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్, జోగిపేట, నారాయణఖేడ్ తదితర పట్టణాలతోపాటు ఆయా మండలాల్లో వందకుపైగా ఎలాంటి అనుమతులు లేని వాటర్ ప్లాంట్లు కొనసాగుతున్నట్టు ఆరోపణలున్నాయి. నీటి వ్యాపారులు బోరుబావి నీటిని నామ మాత్రంగా శుద్ధి చేసి ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ పేరిట ఆకర్షణీయమైన పేర్లతో, అందమైన లేబుళ్లను ముద్రించి విక్రయిస్తున్నారు.



పోతిరెడ్డిపల్లిలో వాటర్‌ప్లాంట్ నుంచి ట్యాంకర్‌లో నింపుతున్న నీరు

పరిశుద్ధమైన వాతావరణంలో ఎన్నో రకాల పరికరాలతో అల్ట్రా వాయిస్ కిరణాల ద్వారా శుద్ధి చేసిన సురక్షితమైన నీటికి సాధారణంగా కెమికల్ ల్యాబ్‌లో 21 రకాల పరీక్షలు, మైక్రో ల్యాబ్‌లో 5 రకాల పరీక్షలు నిర్వహించాలి. అలా నిర్వహించిన పరీక్షల రిపోర్టులను ప్రతి నెలా బీఐఎస్ వారికి పంపాల్సి ఉంటుంది. ఈ రిపోర్టు నిలుపుకోవాలంటే ప్రయోగశాలల నిర్వాహణ పరీక్షలు తదితర వాటికి ప్రతి సంవత్సరం దాదాపు రూ.3 లక్షల ఖర్చు అవుతుందని అంచనా. ఇలా బీఐఎస్, ఐఎస్ఐ మార్కులు, వివిధ ప్రభుత్వ శాఖల అనుమతులు పొందిన వాటర్ ప్లాంట్‌లోని నీటిని 21 రోజుల వరకు వినియోగించుకోవచ్చు. కానీ సాధారణ ప్లాంట్ల వారు సరఫరా చేస్తున్న నీరు, రెండు, మూడు రోజుల్లోనే దుర్వాసన వెదజల్లుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ నీటిని తాగిన ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు.

అనుమతులు లేకుండానే ప్లాంట్ల ఏర్పాటు

వాటర్ ప్లాంట్ల నిర్వహణను పర్యవేక్షిస్తున్న మునిసిపల్, రెవెన్యూ అధికారులకు మాముళ్ల ముట్టజెపుతూ నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా నీటి వ్యాపారం సాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం కొత్తగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్(బీఐఎస్) నుంచి ఐఎస్ఐ గుర్తింపు పొందాలి. ఈ అనుమతి రావాలంటే భూగర్భ జలశాఖ నుంచి అనుమతి తీసుకోవాలి. మునిసిపల్, లేదా గ్రామ పంచాయతీ రెవెన్యూ, కార్మిక, కాలుష్య నియంత్రణ మండలి, ప్రజారోగ్యశాఖ, తూనికలు, కొలతలు, జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్, విద్యుత్, వాణిజ్య పన్నుల శాఖల నుంచి అనుమతులు పొందాల్సి ఉంటుంది.

చర్యలు శూన్యం

అనుమతులు లేకుండా వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తే ఆయా శాఖల అధికారులు సీజ్ చేయవచ్చు. ప్రివెన్షన్ ఆఫ్ ఫుడ్ అడల్ట్రేషన్ 1955 రూల్ 49(28)ప్రకారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ (బీఐఎస్) సర్టిఫికెట్‌తోనే ప్యాకేజీ, డ్రింకింగ్ వాటర్‌ను విక్రయించాలి. అనుమతులు లేని వాటర్ ప్లాంట్లను ఫుడ్ కంట్రోలర్, ఫుడ్ ఇన్స్‌పెక్టర్లకు సీజ్ చేసే అధికారమున్నది. మునిపిల్ యాక్ట్ 1965 ప్రకారం బీఐఎస్ అనుమతి లేకుండా ప్యాకేజింగ్, డ్రింకింగ్ తయారీ, విక్రయం నేరం. ఐఎస్ఐ మార్క్ లేని వాటర్ ప్లాంట్లకు మున్సిపల్ కమిషనర్లు లైసెన్స్‌లు ఇవ్వరాదని నిబంధనలున్నాయి. నాన్ ఐఎస్ఐ ప్యాకేజింగ్, డ్రింకింగ్ వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని సంబంధింత శాఖలు నంబర్ 9765 సీపీఆర్ అండ్ ఆర్ఈ-డీ3-2006లో సర్క్యులర్ మెమోలు జారీ చేశాయి. బీఐఎస్ సర్టిఫికెట్, ఇన్సెటివ్‌లు నిలిపివేయాలని పరిశ్రమల శాఖ కమీషనర్ 2002లోనే ఉత్తర్వులు జారీ చేశారు. అలాంటి వాటర్ ప్లాంట్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వరాదని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఐఎస్ఐ మార్క్‌లేని ప్లాంట్లపై క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ అండర్ సెక్షన్ 133 కింద కేసులు నమోదు చేయాలని ఆరోగ్యం, వైద్య కుటుంబ సంక్షేమ శాఖల నుంచి ఉత్తర్వులున్నాయి. వివిధ శాఖల పరంగా ఉన్నతాధికారులు జారీ చేసిన ఆదేశాలను క్షేత్రస్థాయిలో అధికారులే తుంగలో తొక్కుతున్నట్టు ఆరోపణలున్నాయి. మాముళ్ళ మత్తులో ఆయా శాఖల అధికారులు ప్రజారోగ్యాన్ని గాలికొదిలేశారనే ఆరోపణలున్నారు. అక్రమంగా ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్లపై సంబంధిత శాఖల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



వాటర్‌ప్లాంట్‌లో ఏర్పాటు చేసిన యంత్రాలు

వందకుపైగా అక్రమ వాటర్ ప్లాంట్లు

జిల్లాలోని ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా వందకుపైగా అక్రమ వాటర్ ప్లాంట్లు ఉన్నట్టు సమాచారం. జిల్లాలోని సంగారెడ్డిలో 30, సదాశివపేటలో 10, జహీరాబాద్‌లో 40, నారాయణఖేడ్‌లో 5, జోగిపేటలో 5లతోపాటు పుల్కల్, కొండాపూర్, కంది, హత్నూర, మునిపల్లి, వట్‌పల్లి తదితర మండలాల్లో కూడా పదుల సంఖ్యలో అక్రమ వాటర్‌ప్లాంట్లు ఉన్నట్టు తెలిసింది. అనుమతులు లేని వాటర్‌ప్లాంట్లపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. ఫలితంగా వాటర్ ప్లాంట్ల అనుమతుల పేరిట ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి సంబంధిత అధికారులే గండి కొడుతున్నట్టు ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా అనుమతులు లేని వాటర్ ప్లాంట్లను మూసివేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మిషన్ భగీరథ పనుల్లో

జాప్యం తగదు

- నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలి
- అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలి
- జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్

సంగారెడ్డి టౌన్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్ భగీరథ పనుల్లో జాప్యం తగదని జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్ కన్నన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం రాత్రి మిషన్ భగీరథ పనుల పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటికీ రక్షిత మంచి నీరు అందించే మిషన్ భగీరథ పనులను వేగవంతం చేయాలన్నారు. పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎన్ని పనులు మంజూరయ్యాయి, ఎన్ని పనులు అప్పగించడం జరిగింది, అప్పగించిన పనుల స్థితిగతులపై హ్యాబిటేషన్‌ల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఆవాస ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి పనులు పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా మిషన్ భగీరథ పనుల్లో లోపం లేకుండా ఇంజనీర్లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే అక్టోబర్, నవంబర్ నెలాఖరులోగా ఏఏ ఆవాసాలలో పనులు పూర్తి అవుతాయో అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని ఇంజనీర్లను ఆదేశించారు. ఓహెచ్‌ఆర్ పనుల పురోగతిపై ఆయన ఆరా తీశారు. జిల్లాలో ఉన్న 952 ఆవాసాల్లోని ఇంటింటికి రక్షిత మంచినీరు ఇవ్వాలన్న లక్ష్యం నిర్దేశించామన్నారు. ఆ మేరకు పనులు నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. పనుల విషయంలో అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ విజయప్రకాశ్, వాటర్ గ్రిడ్ ఈఈ రఘువీర్, మిషన్ భగీరథ డిప్యూటీ ఈఈలు, ఎఈలు, కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకు సిద్ధం కావాలి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బీఎన్ రమేష్‌కుమార్

తూప్రాన్: ఎస్సీ వర్గీకరణ సాధనకు అలుపెరగని పోరాటం చేసేందుకు మరోసారి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బీఎన్ రమేష్‌కుమార్‌మాదిగ పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వర్గీకరణ సమస్యపై కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం మెదక్ జిల్లా తూప్రాన్‌లో జిల్లా ఇన్‌చార్జి నాగార్జున అధ్యక్షతన నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి రమేష్‌కుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర సీఎం అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికీ, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్గీకరణ విషయంలో పెద్దమాదిగనై సాధిస్తానని హామీ ఇచ్చి, ఆసెంబ్లీలో కనీసం తీర్మానం చేయకపోవడం సిగ్గు చేటన్నారు. అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ సాధిస్తామన్న బీజేపీ మాట తప్పిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు గ్రామస్థాయి నుంచి ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేసి, అక్టోబర్ 14న చలో అమరావతితో మరో యుద్ధానికి సిద్ధం చేస్తున్నట్లు రమేష్‌కుమార్‌మాదిగ పేర్కొన్నారు. ఇందులో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరి, రాష్ట్ర నాయకులు గజ్జెల బిక్షపతి, గజ్జెలరాములు, ఎంఈఎఫ్ నాయకుడు చెట్లపల్లి సత్యనారాయణ, చెట్లపల్లి యాదగిరి, సర్గల నాగులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఎన్ రమేష్‌కుమార్

పరిశ్రమలు.. పర్యావరణహితం

- రింగ్ రోడ్డు చుట్టూ హరిత పరిశ్రమలు
- ఏకో ఫ్రెండ్లీ ఇండస్ట్రీస్ వైపు ప్రభుత్వం చూపు
- ఇప్పటికే సుల్తాన్‌పూర్‌లో మెడికల్ డివైజ్ పార్క్ ఏర్పాటు
- నందిగామలో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ ప్రారంభం
- కాలుష్యరహిత పరిశ్రమలపై ప్రజల హర్షం





నందిగామలో గ్రీన్ పారిశ్రామిక వాడను ప్రారంభిస్తున్న మంత్రి కేటీఆర్ (ఫైల్) పరిశ్రమ నమూనా

పటాన్‌చెరు : పరిశ్రమలంటే కాలుష్యం అన్న భావన ప్రజల్లో బలంగా నాటుకుంది. గతంలో పటాన్‌చెరు ప్రాంతంలో ఏర్పాటు చేసిన కాలుష్య కారక పరిశ్రమలు చేసిన పర్యావరణ విధ్వంసం వర్ణించడానికి మాటలు సరిపోవు. 1970వ దశకం నుంచి 2000ల వరకు ఎలాంటి ఆలోచనలు లేకుండా పటాన్‌చెరు చుట్టుపక్కల ఏర్పాటు చేసిన పారిశ్రామిక వాడలు పెద్ద ఎత్తున కాలుష్యాన్ని వెదజల్లాయి. పటాన్‌చెరు, పాషమైలారం, బొల్లారం, ఖాజిపల్లి, గడ్డపోతారం పారిశ్రామికవాడలు దేశంలోనే పేరుగాంచాయి. పరిశ్రమలంటేనే ప్రజలు భయభ్రాంతులకు గురై అసహ్యపడే వారు. అయితే తాజాగా పరిశ్రమల ఏర్పాటుపై ప్రభుత్వం పంథా పూర్తిగా మారిపోయింది. కాలుష్యంతో అల్లాడిన గత చేదు అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పారిశ్రామిక విధానాన్ని సమూలంగా మార్చి వేశారు. కొత్త పారిశ్రామిక విధానంలో పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తూనే మరో వైపు కాలుష్య రహిత గ్రీన్ పారిశ్రామిక వాడలు, ఎకో ఫ్రెండ్లీ పరిశ్రమలను ఏర్పాటుకు మొగ్గు చూపుతున్నారు. టీఆర్‌ఎస్ సర్కార్ నూతన పారిశ్రామిక విధానంతో దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు పటాన్‌చెరు నియోజకవర్గంపై దృష్టి కేంద్రీకరించారు. హైదరాబాద్ నగరానికి ఆనుకుని ఉండటంతో పాటు ప్రభుత్వ భూములు, నీటి వనరులు ఉండటం వల్ల ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున పర్యావరణహిత పారిశ్రామిక వాడలను విస్తరించేందుకు సర్కారు ప్రణాళికతో అడుగులు వేస్తోంది.

జీరో డిస్‌చార్జి పారిశ్రామిక వాడ

పటాన్‌చెరు మండలం సుల్తాన్‌పూర్‌లో సుమారు 400 ఎకరాల్లో ఏర్పాటు చేసిన మెడికల్ డివైజ్ పార్క్‌లో ఏర్పాటు చేసే పరిశ్రమలన్నీ కాలుష్యరహితమైనవే. వైద్య పరికరాలు, మెడికల్ ల్యాబ్ యంత్రాలు, సూక్ష్మవైద్య పరికరాలను తయారు చేసే పరిశ్రమలు రాబోతున్నాయి. దీంతో పాటు వైద్య పరిశోధనా ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తారు. కాలుష్యాన్ని విడుదల చేయని, వెదజల్లని పరిశ్రమలకు మాత్రమే ఇక్కడ యూనిట్లను స్థాపించేందుకు అనుమతులు జారీ చేస్తారు. ఇప్పటికే సుమారు 15 పరిశ్రమలకు టీఎస్‌ఐఐసీ అధికారులు భూమిని అప్పగించారు. మరిన్ని సంస్థలు ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాయి. మరో ఐదేళ్లలో పారిశ్రామికవాడలో పూర్తిస్థాయిలో పరిశ్రమలు విస్తరించబోతున్నాయి. పదివేల మంది యువతకు ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

ఎలీప్ ఆధ్వర్యంలో ఏకో ఇండస్ట్రీ

పటాన్‌చెరు మండలం నందిగామలో మహిళల కోసం ప్రైవేటు సంస్థ ఎలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రైజెస్) ఏర్పాటు చేస్తున్న భారీ పారిశ్రామికవాడ అందరి దృష్టిని ఆకర్శిస్తోంది. ముఖ్యంగా మహిళలను పారిశ్రామికవత్తేలుగా తీర్చిదిద్దడంతో పాటు మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచే లక్ష్యంతో ఈ పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల ఐటీ, పంచాయతీరాజ్ శాఖా మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అబ్దుల్‌కలాం మహిళా పారిశ్రామికవాడ పేరుతో నందిగామలో ప్రారంభించారు. ఎలీప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి అవకాశాలలో శిక్షణ ఇచ్చి ప్రభుత్వ సబ్సిడీ రుణాలతో చిన్న తరహా యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు ఇక్కడ స్థలాలను కేటాయిస్తారు. ఎలీప్ సంస్థ ఆధ్వర్యంలో ఫుడ్ ప్రాసెసింగ్, గార్మెంట్స్, ప్యాకేజింగ్ అండ్ ప్రింటింగ్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, ప్లాస్టిక్స్, ఎలక్ట్రానిక్స్, బిల్డింగ్ మెటీరియల్స్, పేపర్‌కప్పులు తదితర అంశాలలో శిక్షణ ఇచ్చి ఔత్సాహిక మహిళా ఎంటర్‌ప్రైనర్లకు స్థలాలను కేటాయించి పరిశ్రమలను స్థాపించేందకు ప్రోత్సాహం కల్పిస్తారు. సుమారు 147 మైక్రో పరిశ్రమల యూనిట్లు నందిగామలో రాబోతున్నాయి.

దీంతో 8000ల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ పారిశ్రామిక వాడను పూర్తిస్థాయి ఎకో ఫ్రెండ్లీగా తీర్చిదిద్దుతున్నారు. సోలార్ ప్యానల్‌లను బిగించిన వీధి దీపాలను ఏర్పాటు చేశారు. జెర్మనీ సంస్థ ఆధ్వర్యంలో పారిశ్రామిక వాడను ఆధునికంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాలుష్య రహితంగా పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్త పరిశ్రమలు రావడంతో తమ గ్రామాలు అభివృద్ధి చెందడంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న భావన వారిలో నెలకొంది.

ప్రగతిపథంలో తెల్లాపూర్

- గ్రామపంచాయతీలో నాలుగేళ్లలో రూ.16 కోట్ల పనులు
- రూ. కోటితో పంచాయతీ భవన నిర్మాణం
- అభివృద్ధికి సహకరిస్తున్న దాతలు



తెల్లాపూర్ గ్రామ పంచాయతీ భవనం

రామచంద్రాపురం : మండలంలోని తెల్లాపూర్ గ్రామపంచాయతీ అభివృద్ధిలో జట్ స్పీడ్‌తో దూసుకుపోతోంది. మౌలిక వసతుల పెద్దపీట వేస్తున్నారు. గ్రామంలో పచ్చదనం, పారిశుధ్యాన్ని పాటిస్తూ ప్రగతిపథం వైపు పయనిస్తున్నారు. గ్రామానికి 'జిల్లా ఉత్తమ పంచాయతీ'గా కూడా అవార్డు వచ్చింది. గడిచిన నాలుగేళ్లలో రూ.16 కోట్లు పనులను చేపట్టారు.

14,403 మంది జనాభా కలిగిన తెల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఐదు కాలనీలు, పది వెంచర్లు ఉన్నాయి. 16 మంది పంచాయతీ సభ్యులు, నలుగురు ఎంపీటీసీలు, జడ్పీటీసీ సహకారంతో సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి అందరిని కలుపుకుని వెళుతూ అభివృద్ధిలో ముందు నిలుపుతున్నారు. దాతల సహకారంతో రూ.కోటి వ్యయంతో గ్రామ పంచాయతీ భవన్నాన ఆధునిక హంగులతో నిర్మించారు. ఇందులో రూ. 10 లక్షలు మాత్రమే పంచాయతీ నిధుల నుంచి వెచ్చించినవి. తెల్లాపూర్ పంచాయతీ భవనం వంటి భవనం జిల్లాలో ఎక్కడా లేదు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరడంతో, పాత భవనాన్ని కూల్చివేసి నూతన భవనానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలోని మైఫేర్ అనే నిర్మాణ సంస్థ కోటికి పైగా నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాల నిర్మాణాన్ని చేపడుతుంది. పంచాయతీ పరిధిలోని నూతన కాలనీలు కొమ్మురంభీం, అంబేద్కర్, జ్యోతిరావు ఫూలే కాలనీల్లో రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ల వ్యవస్థను ఏర్పాటు చేయడానికి కోట్లాది రూపాయలు కేటాయించారు. అన్ని కాలనీలల్లో మహిళా సంఘాల భవనాలు, సీనియర్ సిటిజన్ భవనాలు, మినరల్ వాటర్ ప్లాంట్లు, శ్మశాన వాటికల అభివృద్ధిని చేపట్టారు. ప్రముఖంగా బెల్ ఎంఐజీ కాలనీలో అందమైన రోడ్డు డివైడర్, దానిపై పచ్చదనాన్ని అభివృద్ధి పర్చడం, కాలనీ చుట్టూ ప్రహరి నిర్మాణం, కాలనీలో దొంగతనాల నివారణకు సీసీ కెమరాలు అమర్చడం వంటివి చేపట్టారు. జిల్లాలో మొదటిసారిగా కాలనీలో సీసీ కెమరాలు ఏర్పాటు చేసిన పంచాయతీ ఇదే. ఉమ్మడి జిల్లా ఎస్పీ సుమతితో పాటు పలువురు ప్రముఖుల మన్ననలు అందుకున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో అన్ని మతాల పండుగలను ఘనంగా నిర్వహిస్తూ మత సామరస్యాన్ని చాటుతున్నారు.



ప్రజాప్రతినిధుల సహకారంతోనే అభివృద్ధి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ వి.భూపాల్‌రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, మండల ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామంలో రూ.16 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టాం. ఇందులో పంచాయతీ నిధులు రూ.11 కోట్లు, దాతల నిధులు రూ.2 కోట్లు, ఎంపీటీసీల నిధులు రూ.కోటి 3 లక్షల 50 వేలు, జడ్పీటీసీ నిధులు రూ.12 లక్షలు కలిపి 16 కోట్ల వరకు ఉన్నాయి. గ్రామంలో ఫంక్షన్‌హాల్, స్టేడియం నిర్మాణం పూర్తి అయితే తెల్లాపూర్‌లో పూర్తిస్థాయిలో వసతుల అందుబాటులో ఉంటాయి. ఈ ఏడాదిలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీల సహకారంతో పూర్తి చేయడానికి ప్రయత్నిస్తాను.

- సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి

సినిమాలు

పటాన్‌చెరు
ఎస్ఎస్‌వీ — జయ జానకి నాయక
రుక్మిణి — లై

రామచంద్రాపురం
సంగీత — జయ జానకి నాయక
జ్యోతి — ఫిదా

సదాశివపేట
జ్యోతి — ఫిదా
మహేశ్వరి — నేనే రాజు నేనే మంత్రి

బొల్లారం
జ్యోతి — జయ జానకి నాయక

సంగారెడ్డి
నటరాజ్ — జయ జానకి నాయక
రుక్మిణి — ఫిదా
సితార — లై

జోగిపేట
శ్రీవెంకటేశ్వర — జయ జానకి నాయక

నాణ్యత నవ్వుల పాలు

• ఇష్టానుసారంగా ప్రహరీ పనులు • అధికారుల పర్యవేక్షణ కరువు • పనులను అడ్డుకున్న అధికార పార్టీ నాయకులు

హత్నూర: ప్రహరీ నిర్మాణంపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. నాసిరకం ఇసుక క్యూరింగ్ లేకపోవడంతో ప్రహరీని పట్టుకుంటేనే పడిపోయే చందంగా మారింది. స్థానికులు పనులను పరిశీలించి కాంట్రాక్టర్ తీరు పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనులను అడ్డుకున్నారు. మండల కేంద్రమైన హత్నూర సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలకు ప్రహరీ నిర్మాణం కోసం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి ప్రభుత్వం ఇటీవల 66లక్షల నిధులను విడుదల చేసింది. అదే విధంగా టెండర్ ద్వారా నిర్మాణం పనులను కాంట్రాక్టర్‌కు అప్పగించింది. కొద్ది రోజుల క్రితం అక్కడ నిర్మాణ పనులను సదరు కాంట్రాక్టర్ చేపట్టారు. పాఠశాల ఆవరణలోనే నిబంధనలకు విరుద్ధంగా సిమెంటు ఇటుకను తానే స్వయంగా తయారు చేయిస్తున్నప్పటికీ వాటిలో కూడా ఎలాంటి నాణ్యత లేదు. అదే ఇటుకను ప్రహరీ నిర్మాణం పనులకు వాడుతున్నారు. ఇక ప్రహరీ పనుల వద్ద వాడే ఇసుక పూర్తిగా ఎర్ర మట్టిలా కనిపిస్తోంది. అయినప్పటికీ అదే ఇసుకతో ప్రహరీ పనులు యధావిధిగా నిర్వహిస్తున్నారు. నిర్మించిన బేస్మిట్, గోడపై కూడా నీరు (క్యూరింగ్) సరిగ్గా పోయకపోవడంతో ఆ గోడను పట్టుకుంటే పడిపోతదేమోనన్న చందంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేయిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.



హత్నూరలో ప్రహరీ నిర్మాణం పనులు నాసిరకంగా కొనసాగుతున్న దృశ్యం

అడ్డుకున్న అధికార పార్టీ నాయకులు

గురుకుల పాఠశాల ప్రహరీ నిర్మాణం పనులు నాసిరకంగా కొనసాగుతున్నాయని తెలుసుకున్న టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, హత్నూర పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అక్కడ పనుల నిర్వాహణ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అభివృద్ధి పనుల కోసం కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తుంటే నాసిరకం పనులు చేస్తూ అభాసుపాలు చేస్తారా అంటూ వారిపై మండిపడ్డారు. అంతే కాకుండా అక్కడి నుంచే సాంఘీక సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఫోన్ చేసి పనుల పరిస్థితిని వివరించారు. పర్యవేక్షణ గాలికి వదిలి నాసిరకం పనులు చేస్తే ఊరుకునేది లేదన్నారు.

పనులను నిలిపి వేయించాం

-మక్బూల్ హైమ్మద్,
సాంఘీక సంక్షేమ శాఖ ఏఈ

హత్నూర గురుకుల పాఠశాల ప్రహరీ నిర్మాణం పనులు నాసిరకంగా జరుగుతున్నాయని సమాచారం రావడంతో వెంటనే పనులను నిలిపి వేయించాం. డిప్యూటీ ఈఈని తీసుకొచ్చి పరిశీలించాకే తిరిగి పనులను ప్రారంభించాలని కాంట్రాక్టర్‌కు సూచించాం. పనుల నిర్వాహణలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటాం.

మున్నూరుకాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గాలి అనిల్‌కుమార్



గాలి అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పటాన్‌చెరు: మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పటాన్‌చెరుకు చెందిన గాలి అనిల్‌కుమార్‌ను సంఘం రాష్ట్ర నాయకులు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘాల జేఏసీ వ్యవస్థాపకులు కొండా దేవయ్య గాలి అనిల్‌కుమార్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా ఎంతో వెనకబడిన మున్నూరు కాపు కులస్థులకు ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. జనాభా పరంగా మున్నూరు కాపు కులస్థుకు రాష్ట్రం మొత్తం సరైన గుర్తింపు లభించడం లేదన్నారు. అన్ని సంఘాలను ఐఖ్యం చేసి మున్నూరు కాపుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. త్వరలోనే జిల్లా స్థాయిలో 25వేల మందితో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు కొండాదేవయ్య, నాయకులు సీ.యాదగిరి, ఆకులరాజయ్య, బీ.విజయ్‌కుమార్, లక్ష్మన్, వెంకన్న, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై విద్యార్థుల ర్యాలీ



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పటాన్‌చెరు: పరిసరాల స్వచ్ఛతపై పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత వారోత్సవాల్లో భాగంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు. స్వచ్ఛత ఆవశ్యకతను వివరిస్తూ విద్యార్థులు నిర్వహించిన ర్యాలీకి మంచి స్పందన లభించిందని ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

పేదలకు సహాయమే 'పులిగిల్లా' లక్ష్యం

గుమ్మడిదల: నిరుపేదలకు ఉపయోగపడే విధంగా పులిగిల్లా ఫౌండేషన్ ద్వారా విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ ఫౌండేషన్ చైర్మన్ ప్రకాశంచారి పేర్కొన్నారు. బుధవారం కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు, విద్యార్థులకు పులిగిల్లా ఫౌండేషన్ నుంచి ఫర్నిచర్, నోటుబుక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాశంచారి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుంచి పులిగిల్లా ఫౌండేషన్ నిరుపేదలకు సహాయమే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. బొంతపల్లి పోలీస్‌స్టేషన్‌కు పులిగిల్లా ఫౌండేషన్ ద్వారా కుర్చీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, గుమ్మడిదల ఉప సర్పంచ్ ఎం.నరేందర్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణ, రామప్ప, ప్రశాంత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు కుర్చీలు, పుస్తకాలను అందజేస్తున్న ప్రకాశంచారి

'అర్హులైన ప్రతి ఒక్కరికీ గొర్రెల పంపిణీ'

వట్‌పల్లి: తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ గొర్రెలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామని గొర్రెకాపరుల సహకార సంఘం ఉమ్మడి జిల్లా చైర్మన్ బాపుమళ్‌శెట్టి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2600 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశామన్నారు. గొర్రెలకు ప్రభుత్వం 75శాతం సబ్సిడీనీ అందజేస్తుందని, గొర్రెలు పొందే లబ్ధిదారులు రూ.31,500లను డీడీ రూపంలో చెల్లిస్తే ప్రభుత్వం రూ.73,750 చెల్లిస్తుందని తెలిపారు. గొర్రెల పెంపకం కోసం షెడ్లను నిర్మించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని ఆయన తెలిపారు. గొర్రెలను సంరక్షించేందుకు ప్రత్యేక వైద్య సిబ్బందిని నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద్‌యాదవ్, విఠల్, పాండరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బావు మళ్‌శెట్టియాదవ్

తహసీల్దార్‌ను సన్మానించిన టీఆర్ఎస్ నాయకులు

గుమ్మడిదల: గుమ్మడిదల మండల తహసీల్దార్‌గా పని చేస్తున్న గోపాల్ సేవలను గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఉత్తమ అధికారిగా ప్రకటించి అవార్డు అందించడం జరిగింది. ఈ మేరకు బుధవారం గుమ్మడిదల తహసీల్దార్ కార్యాలయానికి టీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లి తహసీల్దార్ గోపాల్‌ను సన్మానించి సత్కరించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు ప్రజల్లో గుర్తింపు పొందుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ సురేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుమార్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, కాలకంటి రవీందర్‌రెడ్డి, ఆంజనేయులు యాదవ్, పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌గౌడ్, ధర్మారెడ్డి, శంకర్ పాల్గొన్నారు.



తహసీల్దార్ గోపాల్‌ను సన్మానిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

'స్వాతంత్ర్య వేడుకల్లో రైతులను విస్మరించడం తగదు'

గుమ్మడిదల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను చులకభావనతో చూడటం సమంజసం కాదని స్వాతంత్ర్య వేడుకల్లో రైతులను గుర్తించి అవార్డు ఇవ్వకపోవడం తగదని జిల్లా రైతు సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షుడు మద్దుల బాల్‌రెడ్డి, రైతు నాయకులు పోచుగారి మోహన్‌రెడ్డి, పోచుగారి రాంరెడ్డి, వి.భూషన్ పేర్కొన్నారు. బుధవారం గుమ్మడిదల రైతు సంఘం భవనంలో వారు మాటాడుతూ స్వాతంత్ర్య వేడుకల్లో అధికారులు, సినిమా నటులను, సేవకులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి అవార్డులు అందించడం జరిగిందని, ఈ వేడుకల్లో దేశానికి అన్నం పెట్టే రైతులను గుర్తించి వారిని ప్రోత్సహించకపోవడం ఈ ప్రభుత్వాల నియంత పాలనకు నిదర్శనమన్నారు. ఓట్ల కోసమే రైతులను వాడుకోవడం, వ్యవసాయ సాగులో రాణించి మరింత ఉత్సాహంగా ముందుకుపోయేందుకు రైతులకు స్వాతంత్ర వేడుకల్లో అవార్డు ఇచ్చి వారిని ప్రోత్సహించడం రైతుకు అరుదైన గౌరవమన్నారు. రైతులను విస్మరించడం బాధాకరమని వారు అన్నారు.

'ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించండి'


జిన్నారం: మాధారం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలని అంబేద్కర్ సంఘం నాయకులు అంబదాస్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆరు నెలలుగా కాలనీలో ఏర్పాటు చేసిన మినీ ట్రాన్స్‌ఫార్మర్‌తో ఎర్తింగ్ జరుగుతూ ప్రమాదాలు కల్గుతున్నాయని, వీధి దీపాలు నిరంతరం వెలుగుతున్నాయన్నారు. వెంటనే అధికారులు స్పందించి మరో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

వ్యాధి నిరోధక అవగాహన ర్యాలీ

జిన్నారం: బొల్లారంలో మీజిల్స్, రుబెల్లా వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధవారం బొల్లారం పీహెచ్‌సీ ఎంపీహెచ్‌వో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ జరిపారు. ఈనెల 17 నుంచి వ్యాధి నిరోధక టీకాలను వేయనున్నారని ఆయన తెలిపారు.

పేద వధువుకు పుస్తె, మట్టెలు అందజేత

గుమ్మడిదల: బొంతపల్లికి చెందిన జనార్ధన్, జ్యోతి దంపతుల కుమార్తె వివాహానికి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గిద్దె రాజు బుధవారం పుస్తె, మట్టెలను అందజేశారు. తన కుమార్తె వివాహానికి పుస్తె, మట్టెలను అందించినందుకు గిద్దె రాజుకు జనార్ధన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు తనవంతు సహకారం అందిస్తున్నట్లు గిద్దె రాజు పేర్కొన్నారు.



పుస్తె, మట్టెలను అందజేస్తున్న గిద్దె రాజు

ఆంధ్రజ్యోతి 7 సంగారెడ్డి

సంగారెడ్డి ● గురువారం 17 ఆగస్టు 2017

తెలంగాణ పోరాట యోధుడు సర్వాయి పాపన్న

•గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్నగౌడ్

సంగారెడ్డి రూరల్: నైజాం రాజు పై తిరుగు బాటు చేసి అన్యాయాలు, అక్రమాలను ఎదిరించి న తెలంగాణ పోరాట యోధుడు, గౌడజన బాంధవుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గీత కా ర్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్నగౌడ్ అన్నారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ అతిథి గృహం లో బుధ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ నెల 18న జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయన జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వ హించాలని డిమాండ్ చేశారు. గౌడ కులస్థుల సంక్షే మానికి ఐదు వేల కోట్ల నిధులు కేటాయించాలని, కల్లు వృత్తికి రక్షణ కల్పించి, కార్మికులకు ఉపాధి చూపే విధంగా నూతన కల్లు విధానాన్ని రూపొందిం చాలని కోరారు. ట్యాంక్ బండ్‌పై సర్వాయి సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. జయంతి వేడుకల్లో గౌడ సంఘాల నాయకులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గౌడ టీసీఎస్, టీఎఫ్‌టీ సభ్యు లు, కల్లు వృత్తిదారులు, గీత కార్మి కులు అధిక సం ఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కా ర్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, గౌడ సంఘం జిల్లా కార్యదర్శి సుదర్శన్‌గౌడ్, జై గౌడ్ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, నాయకులు మల్లేశంగౌడ్, నగేష్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, జగన్‌గౌడ్, అనంతరాంగౌడ్, మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్నగౌడ్

ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

వట్‌పల్లి: తెలంగాణ చరిత్ర తొలి దశ ఉద్యమకా రుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని వట్‌పల్లిగౌడ్ సంఘం నాయకులు బుధవారం తహసీల్దార్ జె.స్వామికి వినతిపత్రం అందజేశారు. ఆగస్టు 18న జరగబోయే జయంతి వేడుకలకు అధికసంఖ్యలో హాజరుకావాలని వారు కో రారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నర్సింహాగౌడ్, జగన్‌గౌడ్, మహేందర్‌గౌడ్, జైపాల్, భూమాగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, రవిగౌడ్, మనోహర్‌గౌడ్, సాయి ఈశ్వర్‌గౌడ్, గిరిగౌడ్, మాణిక్‌గౌడ్, దత్తుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

19న 'స్కూల్ గేమ్స్' విద్యార్థుల ఎంపిక



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో భీంసింగ్

కొండాపూర్: మండల పరిధిలోని గిర్మాపూర్ గురుకుల పాఠశాలలో ఈ నెల 19వ తేదీన ఉదయం 9 గంటలకు స్కూల్ గేమ్స్‌లో పాల్గొనే విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు ఎంఈవో భీంసింగ్ తెలిపారు. 63వ స్కూల్ గేమ్స్ సందర్భంగా మండలంలో స్కూల్‌గేమ్స్ నిర్వహించడానికి మండల విద్యాధికారి సమక్షంలో బుధవారం పి.ఈ.టీల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో భీంసింగ్ మాట్లాడుతూ అండర్ 14, అండర్ 17 బాల బాలికల విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీ బాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. 14 సంవత్సరాల లోపు వారు 8 తరగతి, 17 సంవత్సరాల లోపు ఉన్న వారు 9,10వ తరగతి వారు అయి ఉండాలన్నారు. ఆసక్తి గల వారు బోనాఫైడ్స్‌తో ఈ నెల 19న గిర్మాపూర్ గురుకుల పాఠశాలలో జరిగే ఎంపిక కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని ఆయన పీఈటీలకు సూచించారు. ఈ సమావేశంలో పీఈటీ లు జనార్ధన్, రాజాగౌడ్, రాంచంద్రం, ప్రసన్న, కవిత పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణకు గ్రీన్ బ్రిగేడియర్ కమిటీ

• ప్రతి గ్రామానికి 50 మంది సభ్యులు

• ఎంపీడీవో జయలక్ష్మి

కంది: నాటిన మొక్కలను సంరక్షించేందుకు గ్రామాల వారిగా కమిటీలను ఎంపిక చేసినట్టు ఎంపీడీవో జయలక్ష్మి తెలిపారు. బుధవారం సంగా రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయలక్ష్మి మాట్లాడుతూ మొక్కలను కాపాడేందుకు ఈ బ్రిగేడియర్ కమిటీ పని చేస్తుం దన్నారు. ఒక్కో గ్రామానికి 50 మంది సభ్యులతో కూడిన కమిటీని నియమించామని, మొక్కల సంర క్షణ కోసం తీసుకోవాల్సిన ముందుస్తు జాగ్రత్త లపై కమిటీ కృషి చేయాలన్నారు. కమిటీలో గ్రామ సర్పంచ్‌తో పాటు కార్యదర్శి, ఆశ వర్కర్లు, అంగన్ వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ వా ర్డు సభ్యులు కమిటీలో ఉంటారని ఆమె వెల్లడిం చారు. కమిటీ సభ్యులు బాధ్యతయుతంగా పని చేసి పచ్చదనంపై ప్రత్యేక దృష్టి సారించాలని జయలక్ష్మి సూచించారు.

మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి

• కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం

సంగారెడ్డిరూరల్: దళితులను ఆవమానించిన ఆంధ్ర ప్రదేశ్ మంత్రి ఆదినారాయణ్ రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం డిమాండ్ చేశారు. సంగారెడ్డి లోని కొత్త బస్టాండ్ వద్ద బుధవారం ఏపీ మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను కేవీపీఎస్ నాయకు లు దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ దళితులు శుచి శుభ్రతలు పాటించరని, శుభ్రంగా ఉండకున్నా, వారికి చదువు రాకపోయినా వారు ఉన్నతమైన పదవుల్లో ఉంటారంటూ మంత్రి ఆదినారాయణ రెడ్డి దళితులను అవమానపర్చడం తగదన్నారు. మంత్రి అనుభవిస్తున్న హోదా కూడా అంబేద్కర్ పుణ్యఫలమేనన్న విషయాన్ని గుర్తించాల ని హితవు పలికారు. అంబేద్కర్ జయంతిన దళితు లను పొగడడం అనంతరం కించపర్చడం లాంటివి మానుకోవాలని హెచ్చరించారు. దళితులకు మంత్రి ఆదినారాయణరెడ్డి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళితు లంతా ఏకమై ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు శివకు మార్, నాయకులు దత్తు, రాజయ్య, మల్లీశ్వరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్ వద్ద మంత్రి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

గొర్రెలకు నట్టల మందు పంపిణీ



గొర్రెలకు మందును వేస్తున్న రామారావు నాయక్

కొండాపూర్: మండల పరిధిలోని గొల్లపల్లిలో బుధవారం పశుసంవ ర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు నట్టల మందును వేశారు. తెలంగాణ ప్ర భుత్వంలో గొల్లకుర్మలకు ఇచ్చిన గొర్రెలను అందరూ సద్వినియోగం చేసు కోవాలని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి రామారావు నాయక్ గొల్లకు ర్మలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారి విజయలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు 'మధ్యాహ్న' కార్మికుల ధర్నా

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజయ్య

సంగారెడ్డి రూరల్: మధ్యాహ్న భోజన కార్మి కులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమా ండ్ చేస్తూ ఈ నెల 18న సంగారెడ్డిలోని జిల్లా విద్యాశాఖా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహి స్తున్నారని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహ్మారెడ్డి, రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించా లని, కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు రూ.18 వేలు ఇవ్వాలన్నారు. ఈ ధర్నాలో మధ్యా హ్న భోజన కార్మికులందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

'ఎంపీటీసీపై చర్యలు తీసుకోండి'

సంగారెడ్డి రూరల్: వీఆర్‌ఏ తిమ్మయ్యపై చే యి చేసుకున్న ఎంపీటీసి శ్రీనివాస్‌రెడ్డి పై చర్యలు తీసుకోవాలని వీఆర్‌ఏల సంఘం గౌరవ అధ్యక్షుడు కే.రాజయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వీ ఆర్‌ఏలు అన్ని రకాల సేవలు అందిస్తున్నా వారిపై చిన్నచూపు చూస్తూ రాజకీయ నెపంతో దాడులు చేయడం దుర్మార్గమన్నారు. అకారణంగా దాడి చేసిన శ్రీనివాస్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

వీఆర్వోను సస్పెండ్ చేయాలి

సంగారెడ్డి అర్బన్: ఎస్టీ మహిళ సర్పంచ్‌ను జాతీయ జెండా ఎగుర వేయకుండా అవమాన పరి చిన ఖమ్మం జిల్లా దయ్యాయిగూడెం పంచాయతీ వీ ఆర్వోను సస్పెండ్ చేయాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూల్‌సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని స్థానిక తారా కళా శాల వసతిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 71 యేళ్లు గడుస్తున్నా గిరిజనులపై దాడులు ఆగడం లేదని ఆరోపించారు. వెంటనే తగు విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయాలి. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. అలాగే దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అదినా రాయణరెడ్డిని మం త్రి పదవి నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యాక్షుడు ప్రకాశ్‌రాథోడ్, నాయకులు సురేశ్, జగన్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, శ్రీకాంత్‌నాయక్, రాజు, సంతోశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూల్‌సింగ్‌నాయక్

నోట్‌బుక్స్ పంపిణీ చేసిన ఇన్ఫోసిస్ ఉద్యోగులు



విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను అందజేస్తున్న సర్పంచ్ సురేందర్‌గౌడ్

జిన్నారం: మాధారంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇన్ఫోసిస్ సంస్థ ఉద్యోగులు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్‌గౌడ్, విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడ్, ఇన్ఫోసిస్ ప్రతినిధులు పాల్గొన్నారు. పాఠశాలకు చెందిన 290 మంది విద్యార్థులకు గానూ 800 నోటుబుక్స్‌ను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇన్ఫోసిస్ లాంటి సంస్థ చేయూతనివ్వడం అభినందనీయమని సర్పంచ్ సురేందర్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో యువజన నాయకులు భానుమూర్తి, సతీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పెంచిన వేతనాలివ్వాలి'

సంగారెడ్డి అర్బన్: జిల్లాలోని మాడల్ స్కూల్స్, కళాశాలల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పెంచిన వేతనాలు చెల్లించాలని అసోసియేషన్ అధ్య క్షుడు తార్యానాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జీవో ఎంఎస్ 14 ప్రకారం జనవరి 2016 నుంచి వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు. ఎంప్లాయిమెంట్ సీనియారిటీ ప్రకారం జిల్లా కలెక్టర్ కమిటీ ద్వారా నియమితులైన తమకు వెంటనే పెంచిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామన్నారు.

'నాయీబ్రాహ్మణ' మండల కార్యవర్గం ఏర్పాటు

హత్నూర: నాయీబ్రాహ్మణ సంఘం హత్నూర మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు వెంకటయ్య తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా మల్లయ్య, ఉపాధ్యక్షుడిగా భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా యాదగిరి, సహాయ కార్యదర్శిగా ఎల్లేశ్, కోశాధికారిగా వీరేశం, కార్య వర్గ సభ్యులుగా పెద్ద దుర్గయ్య, రాందాస్‌ఎన్నికయ్యారు.

చినుకు పడితే వీధులన్నీ చిత్తడే

- అతిమ్యాల్‌లో వర్షాకాలంలో వీదులన్నీ బురదమయం
- సీసీ రోడ్ల నిర్మాణంతోనే సమస్య పరిష్కారం


అతిమ్యాల్‌లో బురదమయంగా ఉన్న రోడ్డు

మనూరు: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తున్నట్లు పాలకులు, అధికారులు గొప్పలు చెబుతున్నప్పటికీ ప్రభుత్వాలు మారినా, పాలకులు, మారినా గ్రామాల రూపురేఖలు మారడం లేదు. ఇందుకు నిదర్శనం మనూరు మండలంలోని అతిమ్యాల్ గ్రామం అని చెప్పవచ్చు. మంజీరలో గ్రామం సర్వం కోల్పోవడంతో అప్పట్లో ప్రభుత్వం పునరావాసం కింద నూతన గ్రామం ఏర్పాటుకు చర్యలు తీసకుంది. అప్పట్లో గ్రామాన్ని ప్లాన్ ప్రకారం నిర్మించడానికి చర్యలు తీసుకొని రోడ్లు, సైడ్‌డ్రైన్స్ నిర్మించారు. దశాబ్దాలు గడిచి పోవడంతో రోడ్లు, మురుగు కాలువలు ధ్వంసమయ్యాయి. ప్రస్తుతం వర్షాకాలం వస్తే చాలు చినుకు పడితే చాలు విధులన్నీ చిత్తడి, చిత్తడిగా మారి నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. వీధుల నుంచి నీరు తేవడానికి భయటకు వెళ్లిన మహిళలు బురదలో కాలుజారి కింద పడిన సంఘటనలు ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీకి వస్తున్న కొద్ది పాటి నిధులతో మురుగు కాలువలు, మోరీలపై వంతెనలు నిర్మిస్తున్న పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధ్యం కావడం లేదు. అందువల్ల మంజీరాలో సర్వం కొల్పోయిన తమ గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతి వీధికి సీసీ రోడ్డు, మురుగు కాలువలు నిర్మిస్తే సమస్య పరిష్కారం అవుతుందని గ్రామస్థులు కోరుతున్నారు.

గ్రామాభివృద్ధికి తన వంతు కృషి



ప్రజలు తనపై నమ్మకంతో గెలిపించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికి కృషి చేస్తాను. గ్రామానికి వచ్చిన నిధులతో బోర్లు వేసి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోగా, మరి కొన్ని నిధులతో సీసీ రోడ్డు, మురుగు కాలువలు, వంతెనలు నిర్మించాము. ప్రతి వీధిలో సీసీ రోడ్లు నిర్మాణం కోసం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి అధికారులకు ప్రతిపాదనలు చేసినాము.

- సర్పంచ్ కొంగరి జయశ్రీమోహన్‌రెడ్డి

సారూ...! పింఛన్ మంజూరు చేయరూ...


వితంతువు మోచి చంద్రవ్వ

కంగ్టి: భర్తను కోల్పోయి సంవత్సరాలు గడిచి పోవడంతో పిల్లా పాపలు లేక ఒంటరి జీవితం గడుపుతున్న తనకు పింఛను మంజూరు చేయాలని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామానికి చెందిన మోచి చంద్రవ్వ వేడుకుంటుంది. ఏడాది క్రితం వరకు వితంతు పింఛను వచ్చిన తనకు ఉన్నట్టుండి పించన్ నిలిపి వేశారన్నారు. ఎలాంటి భూమి, ఇల్లు గాని పిల్లలు గాని లేని తనక్కు ప్రభుత్వమే పెద్ద దిక్కుగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొంటుంది. పంచాయతీ కార్యదర్శికి విన్నవించినా ఫలితం లేదని వాపోయింది. సర్కారు ఇటీవల ఇంటరి మహిళలకు పించన్ అందిస్తున్నట్లు చెబుతున్నప్పటికీ దిక్కు, మొక్కు లేని తనకు వితంతు పించన్ గాని ఒంటరి మహిళ పించన్ గాని మంజూరు చేయడం లేదని పేర్కొంది. ఇప్పటికైనా అధికారులు తనకు న్యాయం చేయాలని విన్నవిస్తుంది.

ఒరిజినల్స్‌ను అందజేయండి: ఎంపీడీవో

నారాయణఖేడ్: ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రుణాలు పొందడానికి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 18లోగా ఒరిజినల్స్‌ను ఎంపీడీవో కార్యాలయంలో గాని లేదా సంబంధిత గ్రామ కార్యదర్శులకు గాని అందజేయాలని ఎంపీడీవో బాలయ్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరకాస్తు చేసుకున్న వారు మాత్రమే నిర్ణీత సమయంలో అంజేయాలని ఆయన కోరారు.

విద్యుత్ శాఖ క్యాజువల్ లేబర్ మృతి


చిన్నప్ప

కంగ్టి: విద్యుత్ శాఖలో ఇంతకాలం కాంట్రాక్టు క్యాజువల్ లేబర్‌గా పనిచేసి పక్షం రోజుల క్రితమే రెగ్యులర్ ఉద్యోగిగా ఉత్తర్వులు అందుకున్న మండల కేంద్రమైన కంగ్టికి చెందిన చిన్నప్ప(52) బుధవారం హఠాణ్మరణం చెందారు. గత 30 సంవత్సరాలుగా క్యాజువల్ లేబర్‌గా పని చేసిన చిన్నప్ప మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోనూ పాల్గొన్నాడు. కాగా ఉదయం ఒక్క సారిగా చాతిలో నొప్పిగా ఉందని చెప్పడంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. 30 ఏళ్ల పాటు క్యాజువల్ లేబర్‌గా సేవలందించి అందరికీ సుపరిచితుడైన చిన్నప్ప మృతితో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్నప్ప మృతికి ట్రాన్స్‌కో ఉద్యోగులు సంతాపం ప్రకటించారు.

ఘనంగా నగేష్ షెట్కార్ జన్మదిన వేడుకలు


కేక్‌ను కట్ చేస్తున్న మాజీ ఎంపీ సురేశ్‌షెట్కార్

నారాయణఖేడ్: జిల్లా ప్రణాళిక మండలి మాజీ సభ్యులు నగేష్ షెట్కార్ జన్మదిన వేడుకలను బుధవారం నారాయణఖేడ్‌లో ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహంలో మాజీ ఎంపీ సురేశ్‌షెట్కార్ కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు శంకరయ్యస్వామి, బాల్‌కిషన్, మండల కోఆప్షన్ సభ్యులు తాహేర్, మాజీ కోఆప్షన్ సభ్యులు అశ్వాక్ అలీ, శ్రీనివాస్, సురేశ్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. కాగా చాప్టా(కె) పాఠశాలల్లోను విద్యార్థులకు నగేశ్ షెట్కార్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోను శ్రీనివాస్, ఉప సర్పంచ్ సురేఖజ్ఞాన్‌రెడ్డి ఉన్నారు. కాగా చాప్టా(కె) ఉన్నత పాఠశాల విద్యార్థి త్రిపుల్ ఐటికి ఎంపిక కావడంతో ఆ విద్యార్థికి శ్రీనివాస్ రూ.3 వేల నగదు బహుమతిని అందించారు. అంతే కాకుండా స్వచ్ఛభారత్ వ్యాస రచన పోటీల్లో జిల్లా స్థాయి బహుమతిని దక్కించుకున్న జ్యోత్స్నకు రూ.2వేల నగదు బహుమతిని కూడా అందించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఫ్రెషర్స్ డే'

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం ఫ్రెషర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కలింగ కృష్ణకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకోవాలన్నారు. చదువుకోవడానికి ఎలాంటి అర్హత అవసరం లేదని, క్రమశిక్షణ ఇష్టపడి చదవడం మాత్రమే అవసరం అన్నారు. చదువును ఇష్టంతో చదవాలే తప్ప కష్టంతో కాదన్నారు. ఎవరైతే సమయ పాలన, ప్రణాళికా బద్ధంగా చదువుతారో వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలుగుతారన్నారు. అందువల్ల ప్రతి విద్యార్థి కూడా చక్కగా చదువుకోవాలన్నారు. విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ చాలా కీలకమైందన్నారు. అందువల్ల ప్రతిఒక్కరూ కూడా పోటీ తత్వంతో చదువుకోవాలన్నారు. నారాయణఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఘనమైన చరిత్ర ఉందన్నారు. ఈ కళాశాలలో చదువుకున్న సురేఖ అనే విద్యార్థిని గ్రూప్-2లో ఎంపికైందన్నారు. అనంతరం గ్రూప్-2 కు ఎంపికైన సురేఖ తన అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఫరూఖ్, సుదీర్, శ్రీనివాస్, రవీందర్, అవినాశ్‌రెడ్డి, రాంప్రసాద్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఇంటర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకడమే కాకుండా వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆయకట్టుకున్నాయి.


నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

నారాయణఖేడ్: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయు డివిజన్ కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ భోజన పథకం ఏజన్సీలను ప్రైవేటు ఏజన్సీలకు అప్పగించ రాదని ప్రతి నెలా బిల్లులు చెల్లించాలని కోరారు. కార్మికులకు ప్రైవేటు వారి వేదింపులు ఉండకుండా చూడాలని, నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నర్సింలు, శ్రీనివాస్, శరణప్ప, భోజన పథకం కార్మికులు గంగమణి, వీరమణి ఉన్నారు.


నారాయణఖేడ్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి: ఎస్ఐ నరేందర్


విద్యార్థినికి బహుమతిని అందజేస్తున్న ఎస్ఐ

నారాయణఖేడ్: విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని స్థానిక ఎస్ఐ నరేందర్ అన్నారు. బుధవారం తుర్కపల్లి పాఠశాలలో వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పోలీసుశాఖ పక్షాన ఆయన బహుమతులు అందించారు. తుర్కపల్లి గ్రామాన్ని తాము దత్తత తీసుకున్నందున ఈ గ్రామంలోని పాఠశాల విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పరమేశ్వర్ కూడా ప్రతిభ చూపిన ముగ్గురి విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విఠల్, ఉపాధ్యాయులు పోలీసులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి పిల్లలకు మీజిల్స్ రూబెల్లా వాక్సిన్

సిర్గాపూర్: నేటి నుంచి పిల్లలకు ప్రభుత్వ వైద్య సిబ్బంది మీజిల్స్ రూబెల్లా వాక్సిన్ కార్యక్రమం ఉంటుందని సిర్గాపూర్ వైద్యశాల ఎంపీహెచ్‌ఈవో సాహెద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం ఉంటుందని, ప్రభుత్వ, ప్రైవేటు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఈ టీకా మందు వేయించాలని ఆయన కోరారు.

డాక్ సేవక్‌ల సమ్మె బాట

నారాయణఖేడ్: న్యాయమైన సమస్యల పరిష్కారంకోసం అఖిల భారత గ్రామీణ డాక్ సేవకుల సంఘం పిలుపు మేరకు బుధవారం నారాయణఖేడ్ సబ్ పోస్టాఫీసు ఆవరణలో డాక్ సేవకులు నిరవదిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు శిరోమణి, నాగయ్య, అశోక్, హన్మారెడ్డి, దత్తాత్రి, పాండురంగారెడ్డి మాట్లాడుతూ తమకు నిర్ణీత పని గంటలు విధించాలని పెన్షన్ సదుపాయం కల్పించాలని కమలేష్ చంద్ర సిఫార్సులను అమలు చేయాలని కోరుతూ సమ్మె చేస్తున్నామన్నారు.

జహీరాబాద్ సినిమాలు

మోహన్	ఫిదా
సినీమ్యాక్స్	నేనే రాజు, నేనే మంత్రి
అనురాగ్	జయ జానకి నాయక

సర్కారు సొమ్ము నీళ్ల పాలు



బర్దీపూర్- ఝరాసంగం రోడ్డు పక్కన పైపు పగిలి వృథాగా పోతున్న మంజీర నీరు

- దాహార్తిని తీర్చేందుకు వెచ్చించిన రూ. కోట్లు వృథా
- ట్రయిలింగ్ లోనే లికేజీలు
- ఎవరికీ పట్టని వైనం

ఝరాసంగం: ప్రజల దాహార్తి తీర్చేందుకు గత ప్రభుత్వల హాయంలో కోట్ల నిధులు మంజూరు కాగా ఆ నిధులతో చేపట్టిన పనులు నాణ్యత లోపించి వెక్కిరిస్తున్నాయి. మంజీర నది నుంచి న్యాల్‌కల్ మండలం మీదుగా ఝరాసంగం మండలంలోని ఆయా గ్రామలకు పైపు లైన్‌లు వేశారు. నాసిరకం పైపులు వాడడంతో అవి ట్రయిలింగ్ సమయంలోనే పెద్ద ఎత్తున లీకేజీలు ఏర్పడి ఏక్కడి నీరు అక్కడే వృథాగా పోతుంది. అయినా అధికారులు గాని సంబంధిత కాంట్రాక్టర్ గాని ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో న్నాల్‌కల్ మండలంలోని చాల్కి వద్ద మంజీర నదిపై ఫీల్టర్ బెడ్ ఏర్పాలు చేసి అక్కడి నుంచి నీటిని భారీ విద్యుత్ యంత్రాల సహాయంతో పైపుల ద్వార లిఫ్టింగ్ చేసేందుకు గాను కోట్ల రూపాయిల నిధులు మంజూరైయ్యాయి. ఆ పనులకు కాంట్రాక్ట్ దక్కించుకొని పనులు నాణ్యతగా చేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. సంవత్సరాల తరబడిగా పనులు చేసి ఏగ్రామానికి కూడా గుక్కెడు మంచి నీళ్లు అందిచలేకపోయారు. పనులు ఏ శాఖ అధికారులు పర్యవేక్షించారో కాని పనులు మొత్తం అస్తవ్యస్తంగానే కొనసాగాయని స్థానికులు వాపోతున్నారు. చాల్కి నుంచి న్యాల్‌కల్, రుక్మాపూర్, చీలపల్లితాండల మీదుగా వేసిన పైపులైన్‌కు బర్దీపూర్ వద్ద గేట్ వాల్వ్, మాచ్నూర్ - బర్దీపూర్‌ల మధ్య మరో గేట్ వాల్వ్ ఏర్పాటు చేశారు. బర్దీపూర్ శివారులోని కల్వర్టు వద్ద పైప్‌లైన్ పగిలిపోయి నిరంతరంగా పెద్ద ఏత్తున నీరు వృథాగా పోతుంది. ఈ దృశ్యాలు నిత్యం కన్పిస్తునే ఉంటాయి. ఏన్ని రోజులుగా ట్రయల్ చేస్తున్నారో గాని ఏ గ్రామానికి కూడా ఇప్పటికీ నీరందని పరిస్థితి ఉంది. ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో అధికారులు ఈ పైప్‌లైన్ ద్వార నీరందించేందుకు గ్రామ పంచాయితీల నుంచి నిర్వహణ కోసం నిధులు ఇవ్వాలని కోరడంతో పలువురు సర్పంచులు అవాక్కయ్యారు. మా గ్రామానికి ఏనాడు నీటి చుక్క రానిదే నిధులు ఏలా ఇస్తామని ప్రశ్నించారు. మంజీర నీటి సరఫరా విషయమై ఆర్‌డబ్ల్యూయస్ అధికారులను ఫోన్ ద్వార అడుగగా ఈ పనులకు సంబంధించి తమకు సంబంధం లేదని వాటర్ గ్రిడ్ అధికారులే పనులు పూర్తి చేసి తమకు అప్పగిస్తే నిర్వహణ బాధ్యతలు చూస్తామన్నారు.

పనులు పూర్తి చేసి నీరందించాలి



వాటర్ గ్రిడ్ అధికారులు లీకేజీలకు మరమ్మతులు చేసి గ్రామాలకు నీరందేలా చూడాలి. ప్రభుత్వం గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చేందుకు మంజూరు చేసిన కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం కాకుండా అధికారులు కృషి చేయాలి. ట్రయలింగ్ పేరిట కాలయాపన చేయరాదు. అధికారులు శ్రద్ద చూపి గ్రామాలకు నీరందేలా చర్యలు చేపట్టాలి.

-బాల్‌రెడ్డి, మాచ్నూర్

నేటి నుంచి తట్టు, రుబెల్లా వ్యాక్సిన్



మాట్లాడుతున్న డాక్టర్ శ్రీధర్

కోహీర్: గురువారం నుంచి తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని దిగ్వాల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుడు శ్రీధర్ తెలిపారు. గురువారం రోజున దిగ్వాల్, కోహీర్, బిలాల్‌పూర్, పైడిగుమ్మల్, పీచేర్యాగడి, మనియార్‌పల్లి గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలల్లో 15 సంవత్సరాలలోపు విద్యార్థిని, విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. అలాగే ఆరోగ్య ఉపకేంద్రాల్లో, అంగన్ వాడీల్లో 9నెలల పైబడిన పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ వేస్తామన్నారు. కోహీర్ మండలంలో 12,885 మంది పిల్లలకు 8రోజులపాటు జరిగే ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తామన్నారు. తప్పకుండా పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించాలని ఆయన కోరారు.

రేషన్‌డీలర్లకు ఈ-పాస్ మిషన్ల పంపిణి

ఝరాసంగం: మండల కేంద్రమైన ఝరాసంగంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయా గ్రామాల రేషన్ డీలర్లకు ఈ-పాస్ యంత్రాలను తహసీల్దార్ సదానందం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 29డీలర్లకు ఈ యంత్రాలను అందజేయడం జరిగిందన్నారు. రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ఉండేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. రేషన్ దుకాణాల వద్దకు రేషన్‌కార్డు లబ్ధిదారుడు ఉంటేనే రేషన్ సరుకులను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ జుబేర్‌అహ్మద్, రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షుడు బొగ్గుల సంగన్న, డీలర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గీతారెడ్డి పెళ్లిరోజు వేడుకలకు తరలిన కాంగ్రెస్ నాయకులు



పెళ్లిరోజు శుభాకాంక్షలను తెలుపుతున్న యువజన కాంగ్రెస్ నాయకులు

జహీరాబాద్: జహీరాబాద్ ఎమ్మెల్యే గీతారెడ్డి పెళ్లి రోజు వేడుకలకు హాజరయ్యేందుకు జహీరాబాద్ నుంచి కాంగ్రెస్ నాయకులు బుధవారం హైదరాబాద్‌కు తరిలివెళ్లారు. ఈ సందర్భంగా ఆమె నివాసంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ వెళ్లిన నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్, జాఫర్, నవీద్, న్యాయవాది ఇస్మాలప్ప పాల్గొన్నారు.

'బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి'



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఆవాజ్ పట్టణ కార్యదర్శి హర్షిత్

జహీరాబాద్: జహీరాబాద్ మండలం దిడ్గి గ్రామంలో ఇటీవల మృతి చెందిన బాబుమియా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆవాజ్ పట్టణ కార్యదర్శి ఎండీ హర్షిత్ అన్నారు. బుధవారం ఆయన దిడ్గి గ్రామంలోని బాబుమియా కుటుంబాన్ని పరామర్శించి అనంతరం మాట్లాడుతూ అధికంగా విద్యుత్ బిల్లులు రావడం వల్లే మనోవేదనకు గురై బాబుమియా మృతిచెందాడని, అట్టి కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు ఎండీ సలీమోద్దీన్, సజీత్, సలావుద్దీన్, ఇమ్రాన్, తయ్యబ్ ఉన్నారు.

ఇండస్ట్రియల్‌పార్కులో ముగిసిన క్రికెట్ పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

జహీరాబాద్: జహీరాబాద్ మండల పరిధిలోని బూచినెల్లి ఇండస్ట్రియల్ పార్కు గ్రౌండ్‌లో మూడు రోజులుగా కొనసాగుతున్న ఫ్రెండ్లీ ఇండింపెండెన్స్ డే క్రికెట్ పోటీల్లో జహీరాబాద్ జట్లు ఫైనల్‌కు చేరాయి. బుధవారం జరిగిన పోటీల్లో జహీరాబాద్ క్రికెట్ అసోసియేషన్ జట్టు విజయం సాధించింది. విజయం సాధించిన జట్టుకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఖలీల్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా మతిన్, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ఫారూఖ్, బెస్ట్ బౌలర్‌గా సలావుద్దీన్, బెస్ట్ ఆల్‌రౌండర్ అన్వర్ నిలిచారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ శ్రీనివాస్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు నేత్రయ్య, కార్యదర్శి వెంకటేశం, జహీరాబాద్ సీఐ సదానాగరాజు, చిరాగ్‌పల్లి, జహీరాబాద్‌రూరల్ ఎస్‌ఐలు సీహెచ్ రాజశేఖర్, శ్రీకాంత్, క్రికెట్ కోచ్ సంపత్‌కుమార్, నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీశైలం, న్యాయవాది ఇస్మాలప్ప, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు. కాగా గత మే నెలలో పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

కేతకీలో ఎర్రోళ్ల శ్రీనివాస్ పూజలు

ఝరాసంగం: మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీకేతకీ సంగమేశ్వరస్వామి ఆలయంలో బుధవారం టీఆర్‌ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయఅర్చకులు వేదమంత్రోచ్చారణ, మంగళవాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. ఆలయ గర్భగుడిలోని పార్వతీపరమేశ్వరులకు ఆయనచే ప్రత్యేక పూజలను చేయించారు. మండల టీఆర్‌ఎస్ నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల టీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షుడు, నాయకులు బస్వరాజ్‌పాటిల్, ఎజాజ్‌బాబా, రాజేందర్‌సింగ్ పాల్గొన్నారు.



టీఆర్‌ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడిని సన్మానిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

రెవెన్యూ ఉద్యోగుల విలీనాన్ని నిరసిస్తూ నిరసన

జహీరాబాద్: రెవెన్యూశాఖలో పనిచేస్తున్న విఆర్‌ఏ, విఆర్వోలను వ్యవసాయ శాఖలో విలీనం చేస్తామనడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ దశరత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ రెవెన్యూశాఖలో పనిచేసే విఆర్‌ఏ, విఆర్వోలను వ్యవసాయ శాఖలో విలీనం చేయడం మూలంగా వ్యవస్థ తప్పుదోవ పడుతుందన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో ప్రజలకు రెవెన్యూ సేవలు కనుమరుగయ్యే అవకాశముందన్నారు. వినతిపత్రం అందించినవారిలో వీఆర్‌ఏ, వీఆర్వోల సంఘం నాయకులు సంజీవరావు, నాగరాజు, జైపాల్, రజినీకాంత్, మల్లేశం, ప్రభాకర్ పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన యువకులు

జహీరాబాద్: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.నరోత్తం ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణానికి చెందిన పలువురు యువకులు టీడీపీలో చేరారు. వారికి నరోత్తం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో విద్యార్థులకు, యువతకు జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ ఊరుకోక అట్టి సమస్యలపై పోరాటం చేసేందుకే యువకులందరం టీడీపీలో చేరామన్నారు. అలాగే, నియోజకవర్గ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతున్న నరోత్తం గారి నాయకత్వానికి ఆకర్షితులై ఆయనతో కలిసి పనిచేయాలని టీడీపీలో చేరినట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఎస్‌కె ఆమేర్, సయ్యద్ సోహైల్, ఎండీ సల్మాన్, ఎండీ అబ్దుల్లా, నాసర్‌హుస్సేన్, ఎండీ ఇస్మాయిల్, ఎండీముజ్జు, ఎండీ ఉమర్, ఎండీ జీషాన్, ఎండీ శకీల్, ఎండీ ముస్తాఫా, ఎండీ నవీద్, ఎండీ మాజిద్, ఎండీ ఫతే, ఎస్‌కే అతిక్, ఎండీ నౌమాన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, ఎండీ షరీఫ్ పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వై.నరోత్తం

‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపీచంద్ బి) వీరేన్ రస్కిన్హ
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా

2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే

3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఉహూరు కెన్యాట్టా బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్టా డి) మవాయి కిబాకి

4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13

5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన ఛైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహాలని డి) అదూర్ గోపాలకృష్ణన్

6. 2017లో లండన్ వేదికగా జరిగిన ‘ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్’ జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవింద్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్

7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9

8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను ‘నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్’ ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ

9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే ‘ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపై)’ కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యానా

10. 2017 నవంబరు 28న జరిగే ‘ప్రపంచ భాగస్వామ్య సదస్సు’కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్

11. మసూమా ఎబ్టేకర్, మౌలావర్ధి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్

12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన ఛైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్

13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం ‘ఈ-శక్తి’ అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్

14. 'BIMSTEC' కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ

15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) న్యేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్

17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్

18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ‘ప్రపంచ ఏనుగుల దినోత్సవం’ సందర్భంగా ‘గజయాత్ర’ ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. ‘ఏనుగుల దినోత్సవం’ ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన ‘క్యూరియాసిటీ’ రోవర్ ఏ దేశానికి చెందింది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా

20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి

21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా

22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో ‘ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్’ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా

23. ‘భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)

24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో ‘జనగణమన’కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్

25. 2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐఎన్ఎస్ మిత్ర బి) ఐఎన్ఎస్ మౌర్య
సి) ఐఎన్ఎస్ శౌర్య డి) ఐఎన్ఎస్ సుచిత్ర

26. 2017కి గాను ‘ద హ్యూగో అవార్డు’ పొందిన నవల ‘ద ఒబిలిస్క్ గేట్’ రచయిత?
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్

27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్

28. కుష్టు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన ‘రూత్‌పౌ’ని ఏ దేశంలో మరో ‘మదర్ థెరిసా’గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్

29. కజకిస్థాన్ రాజధాని అస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్

30. ‘దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన’లో భాగంగా కేంద్రం ప్రారంభించిన ‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం

31. ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్

32. SATH(సస్టైనయిబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అస్సాం సి) హర్యానా డి) ఉత్తరప్రదేశ్

33. SATH కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్

34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం ‘సంకల్ప్ సె సిద్ధి’ అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం

35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్‌షా

36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)

37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను ‘ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు’కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్

38. 17 దేశాలు పాల్గొన్న ‘హార్ట్ ఆఫ్ ఆసియా’ 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)

39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989

40. భారత్‌లో తొలిసారి ‘విపత్తు నిర్వహణ సంస్థ’ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యానా)

41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)

42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ మై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్

43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన ‘టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం’లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్

44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

		13) డి	21) బి	29) డి	37) డి
		14) డి	22) ఎ	30) సి	38) డి
1) సి	7) బి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
2) బి	8) డి	16) బి	24) సి	32) సి	40) ఎ
3) ఎ	9) సి	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
4) డి	10) డి	18) డి	26) బి	34) బి	42) సి
5) ఎ	11) ఎ	19) డి	27) బి	35) సి	43) డి
6) బి	12) బి	20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applications) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64

2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5

3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27

4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం

5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం

6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ

7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్

8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అస్సాం డి) పశ్చిమ బెంగాల్

9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు

10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ

11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు

12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950

13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ

14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్

15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక

16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు

18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983

19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68

20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002

21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ

22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు

23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి

24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి

25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్

27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో

28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోదీ బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్

29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి

30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హాం బి) సర్హాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున

31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్

32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) జరేసాతి సి) షరద్ డి) రుం

33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు

34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప

35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు

36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ

37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప

38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్

39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్

40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో ఎస్ 3 & ఎస్ 5 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్టర్న్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్టర్న్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియోమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజిఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్ టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!
వెంగళప్ప : అవును
టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.
వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.
టీచర్ : మరి!
వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంల ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?



10,000 ఆమ్లెట్ ఫెస్టివల్

ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్ దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.




ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

చుక్కలు కలపండి



టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

కొంటె ప్రశ్న : ద్ర అక్షరం.
జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR
జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3. నయనం

PAID PREVIEWS TODAY IN ENGLISH AT

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.00,12.15,5.30,11.00
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 12.05,2.10,5.40,7.30,10.00
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,2.15,7.40,10.40
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 4.30, 11.10
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.05,2.15,4.45,10.20
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.00,5.20,11.00
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 11.00,3.00,10.30
సినీపోలీస్ మంత్రమాల్ - అత్తాపూర్ 12.00,3.00,8.20,10.30
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.40,4.30,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,5.15,10.30
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 11.00,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.30,8.00,10.30

PAID PREVIEWS FROM AUGUST 15 ONWARDS



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్

ఏషియన్ షెహెన్‌షా - చింతల్ | శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | సుందర్ మ్యాక్స్ - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి
సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
సినీటౌన్ ఎ/సి - మియాపూర్
టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట
ఏషియన్ రాధికా ఎ/సి - కాప్రా
ఏషియన్ శివగంగా - దిల్‌సుఖ్‌నగర్
ఏషియన్ జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్: సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ | శ్రీరామా - బహదూర్‌పుర

A WARNER BROS. PICTURES RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



పద్మావతి సినీకాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
Big Cinemas బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
Big Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BVK MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INDRA ఇంద్ర సినీమాస్ - బీదర్



దేవి

ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

జెమిని ఎ/సి - వరంగల్
కిన్నెరసాని - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
దేవి - నిజామాబాద్
మయూరి - మంచిర్యాల

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 4వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.15,6.15,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.15,9.15 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35
PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20
Big Cinemas బిగ్‌సినీమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30
Big Cinemas బిగ్‌సినీమాస్ - శామీర్‌పేట్ 10.30PM
Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి1.00,8.00
Cinépolis సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM
TIVOLI టివోలి ఎ/సి -11.00,4.50,7.50
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40
మీరజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10
ASIAN - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15
INOX జివికె - బంజారాహిల్స్ 2.00,7.30
INOX ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30
ASIAN - అత్తాపూర్ 10.50,4.40,10.25
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 1.45,7.40
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
BVK MULTIPLEX బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45
Cinetown ఎ/సి - మియాపూర్ 2.45,9.30
ASIAN ఎ/సి - హన్మకొండ - 1.45,4.30
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30
ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.15,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి 70 ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి



నారుమళ్లు పచ్చబడ్డాయి

మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టు ఆయకట్టు కింది భూములకు నీరు వదలడంతో నారుమళ్లు పచ్చబడ్డాయి. రైతులు ఇప్పటికే తుకం చల్లుకుని నాట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ నెల 3వ తేదీన కుడి, ఎడమ కాల్వల నుంచి నీటిని విడుదల చేయడంతో ఆయకట్టు రైతులు వరినాట్లు వేయడంలో మునిగి పోయారు. వర్షాధారంతో వేసిన వరినారు తుకం మడులు, వరుణుడు ముఖం చాటేయడంతో ఎండుముఖం పట్టాయి. ఇప్పుడు నీరు అందడంతో పొలాలన్నీ పచ్చదనాన్ని సంతరించుకున్నాయి. కాగా ఖరీఫ్ వరి సాగులో రైతులు బిజీబిజీగా ఉన్నారు. సుమారు 4 వేల ఎకరాల్లో సాగు చేయనున్నారు.

\- సిర్గాపూర్



అధ్యాపకులకు పరిశోధనే ప్రాణవాయువు

- ఆతిథ్య ఉపన్యాసంలో ఐఐఎస్‌సీ ప్రొఫెసర్ వెంకట్రామ్

పటాన్‌చెరు రూరల్: అధ్యాపక వృత్తిలో కొనసాగేవారికి పరిశోధన ప్రాణవాయువు వంటిదని, పరిశోధించడం వృత్తిలో భాగమని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ) ప్రొఫెసర్ పల్లప వెంకట్రామ్ అభిప్రాయపడ్డారు. గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలో బుధవారం 'పరిశోధనా పద్ధతులు' అనే అంశంపై ఆయన మాట్లాడారు. అనుకోకుండా అధ్యాపక వృత్తిలోకి రావడం సరికాదని, దానివల్ల ఒక తరమే దెబ్బతినే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. పరిశోధన చేపట్టే ముందు బాగా యోచించి, ఒక భావన ఏర్పరచుకోవాలని, ఆ భావనపై స్పష్టత ఏర్పడ్డ అనంతరం విశ్లేషించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిజ్ఞానంపై సంపూర్ణ అవగాహన ఏర్పరచుకోవాలని, మన ముందున్న సమస్యను లోతుగా అధ్యయనం చేసి ముందుగా దానిని అర్థం చేసుకోవాలని, అప్పుడు పరిష్కారం చూపడం పెద్ద సమస్య కాదని ఐఐఎస్‌సీ ప్రొఫెసర్ తెలిపారు. పరిశోధించడంలో అధ్యాపకులకు స్వేచ్ఛ ఎక్కువని ఆయన చమత్కరించారు. ప్రచురితమైన పత్రాలను అధ్యయనం చేయడానికి ప్రొఫెసర్ వెంకట్రామ్ కొన్ని సూచనలు చేశారు. మొత్తం పత్రాన్ని పూర్తిగా ఎప్పుడూ చదవద్దని ఆయన హెచ్చరించారు. ముందుగా అబ్‌స్ట్రాక్ట్‌ను చదవాలని, ఆ తరువాత ముగింపు, చివరిగా పరిచయ



వెంకట్రామ్‌ను సత్కరిస్తున్న శివప్రసాద్

వాక్యాలను చూడాలని, ఇంకా ఓపిక ఉంటే పరిశోధన పత్ర కూర్పుపై దృష్టి సారించాలని సలహా ఇచ్చారు. అంతేకాని కఠిన గణాంకాలను చూసి భయపడకూడదని, అవి ఓ ప్రకటన లాంటివేనని ప్రొఫెసర్ చెప్పారు. ఎన్ని గంటలు చదువు చెప్పినా పరిశోధనకు సమయం వెచ్చించాల్సిందేనన్నారు. పరిశోధించకుండా ఉపాధ్యాయులుగా కొనసాగడం మున్ముందు కష్టమేనని, మన దేశీయ విద్యాసంస్థలు విదేశీ అధ్యాపకులను నియమించుకునే రోజులు ఇంకెంతో దూరంలో లేవని ప్రొఫెసర్ వెంకట్రామ్ హెచ్చరించారు. తొలుత గీతం విశ్వవిద్యాలయం ప్రో వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ శివప్రసాద్ అతిథిని స్వాగతించి, సత్కరించారు. ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ మంజునాథాచారి కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంజయ్, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఏ రామారావు, జీహెచ్‌బీఎస్ డీన్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ లక్ష్మణ్‌కుమార్, వివిధ విభాగాధిపతులు, పలువురు అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేశారు.

3 నుంచి భవానీ వ్రత

మహోత్సవాలు

- 21 రోజుల పాటు జగదాంబ దీక్షలు
- ఆలిండియా బంజారా లంబాడ శక్తిపీఠ్ సహాయ కార్యదర్శి విఠల్‌నాయక్ రాథోడ్

సంగారెడ్డి టౌన్: వచ్చే నెల 3వ తేదీ నుంచి 23వరకు అన్ని గిరిజన తండాల్లో జగదాంబ భవానీ వ్రత మహోత్సవాలు నిర్వహించాలని ఆలిండియా బంజారా లంబాడ శక్తిపీఠ్ సహాయకార్యదర్శి విఠల్‌నాయక్ రాథోడ్ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య పౌరాదేవీ సంస్థాన్ జగత్‌గురువు తపస్వి రామ్‌రావ్‌మహారాజ్ ఆదేశాల మేరకు గిరిజన తండాల్లో వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 21 రోజుల పాటు భవానీ దీక్షా వ్రతాలు చేపట్టాలన్నారు. పుల్కల్ మండలం లక్ష్మీసాగర్ గిరిజన తండాలో వచ్చే నెల 3వ తేదీన ఉదయం భవానీ వ్రతం నిర్వహించనున్నట్లు వివరించారు. దీక్షలు చేపట్టదలచిన వారు 21 రోజుల దీక్షా కాలంలో మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న విఠల్‌నాయక్ రాథోడ్

సీఎం కేసీఆర్‌ను కలిసిన

డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ

జగదేవ్‌పూర్: సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామ శివారులోని తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న సీఎం చంద్రశేఖర్‌రావును డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ బుధవారం సాయంత్రం కలిశారు. సాయంత్రం 4గంటలకు ఫాంహౌస్‌కు చేరుకున్న డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ రాత్రి వరకు అక్కడే ఉన్నారు. హైదరాబాద్‌కు చెందిన తన అనుచరులతో వచ్చిన మహమూద్‌అలీ సీఎం కేసీఆర్‌తో భేటీ అయినట్లు తెలిసింది. సుమారు నాలుగు గంటల పాటు సీఎంతో కలిసి మాట్లాడినట్లు తెలిసింది. మర్యాద పూర్వకంగానే డిప్యూటీ సీఎం కలిసినట్లుగా ఫాంహౌస్ వర్గాలు తెలిపాయి. కాగా వీరు ఇరువురి భేటీకి సంబంధించిన పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు.

అభివృద్ధి పనులను పరిశీలించిన గడ ప్రత్యేకాధికారి

గజ్వేల్‌లో ఆడిటోరియం పనులను పరిశీలిస్తున్న హన్మంతరావు



గజ్వేల్‌అర్బన్: గజ్వేల్ పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను గడ ప్రత్యేకాధికారి హనుమంతరావు బుధవారం సాయంత్రం పరిశీలించారు. పట్టణంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం, ఆడిటోరియం పనులతో పాటు ములుగు మండల కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టీకల్చర్ యూనివర్సిటీ పనులను ఆయన పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని, నాణ్యతా ప్రమాణాలతో చేయాలని అధికారులను ఆదేశించారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న బుల్లితెర హీరో శ్రీనివాస్

వివాహ వేడుకల్లో బుల్లి తెర హీరో

నంగునూరు: మండలంలోని సిద్దన్నపేటలో బుధవారం జరిగిన ఒక వివాహ వేడుకలో బుల్లితెర హీరో బాంబె శ్రీనివాస్ పాల్గొన్నారు. సిద్దన్నపేటలోని శ్రేష్ట ఫంక్షన్ హాల్ జరిగిన రమేశ్ రెడ్డి-సంతోషిని వివాహానికి ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

గొర్రెలను బతికించండి సారూ...

రోగాలతో మృత్యువాత పడుతున్న జీవాలు ఆందోళనలో లబ్ధిదారులు

• మండలానికి వంద యూనిట్ల పంపిణీ • వైద్య సదుపాయం కరువు • వ్యాధుల బారిన పడుతున్న గొర్రెలు



కంది: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం నిర్వీర్యమవుతోంది. "గొర్రెలను బతికించమని లబ్ధిదారులు అధికారులతో మొరపెట్టుకుంటున్నారు. ఈ పథకంలో భాగంగా పంపిణీ చేసిన గొర్రెల ఆరోగ్య పరిరక్షణకు వైద్యాధికారులు సరైన జాగ్రత్తలు, వైద్యసేవలు అందించకపోవడం శాపంగా మారింది. మండలంలోని 17 గ్రామాల్లో వంద యూనిట్లను మంజూరు చేశారు. 2100 గొర్రెలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు కానీ వాటి ఆరోగ్య పరిరక్షణకు మాత్రం చర్యలు తీసుకోవడంలేదు. వైద్య ఆరోగ్య శాఖలో సిబ్బంది కొరతతో పశువులకు వైద్యం అందకపోవడంతో మృత్యువాత పడుతున్నాయి. డోన్ నుంచి గొర్రెలను తీసుకొస్తూ ఇక్కడ పంపిణీ చేయడంతో వాతావరణంలో మార్పుల వల్ల అవి నిత్యం అనారోగ్యానికి గురవుతున్నాయి. వైద్యసిబ్బంది కొరతతోపాటు మందుల సరఫరాలో కూడా లోటుపాట్లు ఉన్నాయి. పథకం ద్వారా పొందే 21 గొర్రెలకు తమ వంతుగా రూ.31,500 చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ గొర్రెలను పొందిన అనంతరం వాటిని రక్షించలేకపోతున్నామనే చింత లబ్ధిదారుల్లో ఎక్కువైంది. దాంతో గొర్రెలను తీసుకోపోవడమే ఉత్తమనే యోచనలో పడుతున్నారు.

వాతావరణంలో మార్పులే కారణమా?

ప్రాంతం మారడంతో వాతావరణంలో మార్పుల వల్ల గొర్రెలు అనారోగ్యానికి గురవుతున్నాయి. ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో వైద్యాధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. వర్షాలు కురుస్తుండడంతో గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొని గొర్రెలు నిత్యం రోగాల బారిన పడుతున్నాయి. పశువుల కోసం అంబులెన్స్ సౌకర్యం కూడా లేకపోవడంతో గొర్రెల పెంపకందారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.



రోగాల బారిన పడిన గొర్లు

వైద్యులు అందుబాటులో లేరు



గొర్రెల పంపిణీ పథకం కింద నెల క్రితం 21 గొర్రెలు ఇచ్చారు. కానీ అవి అనారోగ్యం పాలైనా పట్టించుకోవడంలేదు. ఆస్పత్రికి తీసుకుపోతే వైద్యులు అందుబాటులో ఉండడంలేదు.

- రమేశ్, లబ్ధిదారుడు

పొట్టేలే సచ్చిపోయింది



నాకిచ్చిన పొటేలు సచ్చిపోయింది. మరి గొర్రెల సంఖ్య ఎలా పెరుగుతుంది. రోగంతో బాధపడుతున్న గొర్రెలను బతికించేందుకు డాక్టర్లు రారు. వాటి బాగోగులు చూడడం మాకు తెలవదాయే. ఇప్పటి వరకు మందులు కూడా ఇచ్చిన పాపాన పోలేదు. ఇప్పటికైనా సర్కారోళ్లు గొర్రెలను బతికించాలి.

- సుదర్శన్, లబ్ధిదారుడు

ఇంత నిర్లక్ష్యమా?

• పశువుల షెడ్ల బిల్లుల చెల్లింపుపై తాత్సారం • ఆందోళనలో పశుపోషకులు

మద్దూరు: పశుపోషణతో జీవనోపాధి పొందుతున్న రైతులకు జీవాల సంరక్షణ కోసం పాకల నిర్మించడం ఆర్థిక భారంగా మారింది. దీంతో వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. బిల్లు చెల్లంచడంలేదు. దీంతో పశుపోషకులు అప్పులపాలై లబోదిబోమంటున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకం అందకపోవడంతో పాడిరైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం పశుపోషకుల, ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించేందుకు ఉపాధిహామీ పథకం కింద పశువుల షెడ్డు నిర్మాణానికి రూ. 51 వేలు, గొర్ల మేకల షెడ్డు నిర్మాణానికి రూ.49 వేలు, కోళ్ల షెడ్ల నిర్మాణానికి రూ. 94 వేలు అందిస్తున్నట్లు ప్రకటించింది. పశుపోషకులు కనీసం 4 నుంచి 6 పశువులు, గొర్లమేకల పెంపకందార్లు కనీసం 10 గోర్లుమేకలు, కోళ్ల పెంపకందార్లు కనీసం 100 కోళ్లు కలిగి ఉండాలనే నిబధనలు విధించింది. రైతులు గ్రామపంచాయతీ తీర్మానాలతో పాటు పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రంతో ఈజీఎస్ అధికారులకు దరఖాస్తులు సమర్పించాలని తెలియజేసింది. కాగా ఒక్కో గ్రామంలో సుమారు 200 మందికిపైగా రైతులు వ్యవసాయానికి అనుబంధంగా గొర్లమేకలు, కోళ్ల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని 20గ్రామాల నుంచి సుమారు 100 మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. షెడ్ల మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టి బిల్లుల కోసం కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాలేదని చెబుతుండటంతో ఆందోళన చెందుతున్నారు.



పశువుల షెడ్డు నిర్మించుకున్న లబ్ధిదారుడు శ్రీనివాస్

గొర్రెల షెడ్డును నిర్మించుకున్న అయిలయ్య



షెడ్డు నిర్మించి ఎనిమిది నెలలయింది

గొర్లమేకల షెడ్డు కోసం దరఖాస్తు చేసుకున్నా. షెడ్డు మంజూరైనట్లు ఉపాధిహామీ అధికారులు తెలిపారు. నిర్మాణం పూర్తయిన వెంటనే బిల్లు చెల్లిస్తామని తెలిపారు. నిర్మాణం పూర్తి చేసి ఎనిమిది నెలలు గడిచింది. బిల్లు కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు కనికరించడం లేదు. బిల్లులు వస్తాయంటున్నారే తప్ప ఇప్పటివరకు రూపాయి కూడా రాలేదు. షెడ్డు నిర్మాణానికి రూ. 80 వేలు ఖర్చు చేశా. అధికారుల మాటలు నమ్మి అప్పులపాలయ్యా.

-అయిలయ్య, జీవీల పెంపకందారుడు


వెంటనే బిల్లు చెల్లించాలి

మెదట పశువుల షెడ్డు నిర్మాణానికి రూ. 90 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకుని షెడ్డు నిర్మాణం చేపట్టి మూడు నెలలు గడిచింది. అధికారులు సందర్శించి షెడ్డును తనిఖీ చేసి వెళ్లారు. కానీ నేటికీ బిల్లు చెల్లించలేదు. రూ. 2.50 లక్షలు అప్పుచేసి షెడ్డు నిర్మించా. వెంటనే బిల్లు చెల్లించేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

- చిగుళ్ల శ్రీనివాస్, పశుపోషకుడు

బతుకులు బండబారుతున్నాయ్

• పొద్దంతా పని చేసినా కూలి గిట్టుబాటు కష్టమే • ఎలక్ట్రానిక్ పరికరాలతో తగ్గిన రోళ్లు, ఇసుర్రాళ్ల కొనుగోళ్లు
• చిన్న గుడారంలోనే జీవిస్తున్న వడ్డెరలు • డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయాలని వేడుకోలు



రోలు చెక్కుతున్న భూమయ్య



హుస్నాబాద్: పొద్దంతా పని చేసినా పూటగడవడం కష్టం. కుటుంబసభ్యులందరూ కష్టపడినా కూలి గిట్టుబాటు కాని పరిస్థితి వడ్డెరలది. ఇసుర్రాళ్లు, రోళ్లను తొలిచి చెమటోడ్చుతూ జీవనం వెళ్లదీస్తున్నారు ఒడ్డెరలు. చిన్న పాటి గుడారంలో ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, చలికి వనుకుతూ జీవన నావను కొనసాగిస్తున్నారు. నూతన ఎలక్ట్రానిక్ పరికరాల రూపకల్పనతో వీరు ఉపాధి కోల్పోతున్నారు. కొద్ది రోజుల క్రితం ఏ ఇంట్లో చూసినా రోళ్లు, ఇసుర్రాళ్లు ఉండేవి. ప్రస్తుతం వాటి స్థానంలో ఎలక్ట్రానిక్ పరికరాలు ఉంటున్నాయి. దీంతో వడ్డెరల ఉపాధి కష్టంగామారింది. 30 సంవత్సరాల క్రితం ఇసుర్రాళ్లు రోళ్లు చెక్కుతూ హుస్నాబాద్‌లో స్థిరపడ్డాడు. భూమయ్య, లక్ష్మీ దంపతులు ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడే గుడారం వేసుకుని పని చేస్తూ జీవిస్తున్నారు. వీరికి కుమారుడు, ఇద్దరు కూతుళ్లున్నారు. కుమారుడుతో పాటు కొడలు అనూష కూడ ఈ పనే చేస్తోంది. వారు పొద్దంతా రోళ్లు ఇసుర్రాళ్ల తయారీలోనే నిమగ్నమవుతారు. అనంతరం వాటిని గ్రామాల్లో తిరుగుతూ విక్రయిస్తారు. పొద్దంతా పని చేస్తే కూలీ కూడా గిట్టుబాటు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోళ్ల కోసం ఆదిలాబాద్ నుంచి నల్లసరపు బండను తమకు అనుకూలమైన సైజుల్లో తెప్పించుకుంటారు. ఒక్కో రాయికి రూ. 25నుంచి 50 వరకు ఖర్చవుతుంది. రోలు, ఇసుర్రాయిని చెక్కడానికి సుత్తి, ఇనుపసానాలను ఉపయోగిస్తారు. కొన్ని సందర్భాల్లో రాయి పగిలిపోతే శ్రమంతా వృధా అవుతుంది. వేరే పని తెలిక ఈ పని చేస్తూనే బతుకు వెల్లదీస్తున్నామని వారు పేర్కొంటున్నారు. వీరికి ప్రభుత్వ పథకాలు కూడా అందిన దాఖలాలు లేవు. రేషన్ కార్డులు మాత్రం ఇచ్చారని, ప్రభుత్వం నిర్మించే డబుల్ బెడ్ రూం ఇళ్లు మాకు ఇస్తారనే ఆశతో ఉన్నామని కంది భూమయ్య కుటుంబీకులు తెలిపారు.

ఇసుర్రాయి, రోళ్లకు ఆదరణ తగ్గిపోతుంది

మునుపటి లెక్క ఇసుర్రాళ్లు, రోళ్ల కొంటలేరు. ఊరు మొత్తం తిరిగినా ఒకట్రెండు కూడ అమ్ముడు పోతలేవు. మొదటి నుంచి ఈ పని చేసుకుంటనే బతుకుతున్నం. ఇది కాక వేరే పని రాదయే. రోజంతా చేసినా కూలి పడతలేదు.

- కంది భూమయ్య

డబుల్‌బెడ్ రూం ఇల్లు ఇచ్చి ఆదుకోవాలి

ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ గుడారం వేసుకుని బతుకుతున్నం. ఎండకు వానకు అరిగోస పడుతున్నం. కుటుంబం మొత్తం చిన్న గుడారంలోనే ఉంటన్నం. గవర్నమెంట్ మాలాంటోళ్లకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇత్తందట. మాకు కూడా ఇత్తే మేలు మరిచిపోం. మాకు ఇయ్యకున్న నా కొడుకు కొడలుకు ఇచ్చిన బాగుంటది.

-కంది లక్ష్మి



భూమయ్య కుటుంబం నివసించే గుడారం




సోయా ఆకుపై పొగాకు లద్దె పురుగు

పప్పు దినుసుల పంటపై

చీడపీడల బెడద

సిర్గాపూర్: ఖరీఫ్ పంటలైన మినుము, పెసర, సోయా పంటలను చీడ పురుగులు ఆశించి నష్ట కలగజేస్తున్నాయి. మండల పరిధిలోని వాసర్, వంగ్దాల్, పొట్‌పల్లి, గరిడేగాం, ముభారక్‌పూర్, అంతర్గాం, సిర్గాపూర్‌లో వర్షాధార భూముల్లో పెసర, మినుము, సోయాను రైతులు అధికంగా సాగు చేశారు. మండలంలో 1260 హెక్టార్లలో పెసర, 580 హెక్టార్లలో మినుము, 872 హెక్టార్లలో సోయా విత్తుకున్నారు. తొలకరి వర్షాలతో పైరు బాగా పెరిగింది. పంటలు పూత దశకు వచ్చే సరికి వర్షాలు కురువక ఎండుముఖం పట్టాయి. గత వారం నుంచి చెదురు ముదురు వర్షపు జల్లులకు పంటలు పచ్చబడ్డాయి. దీంతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపించింది. కాని మినుము, పెసర పంటలపై పెనుబంక చేరి నష్టం కలిగిస్తోంది. సోయాలో పొగాకు లద్దెపురుగు, దాసరి పురుగులు చేరాయి. దీని విషయమై మండల వ్యవసాయాధికారి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ చిడపీడల నివారణకు పెసర, మినుము, పంటలకు మోనొక్రొటోపాస్ ద్రావణం ఒక లీటరు నీటికి 1.5 నుంచి 2 మి.లీటర్ల కలిపి పిచికారి చేయాలని సోయాకు క్లోరోపెరిపాస్ 2.5 మి.లీటర్ల ఆయాసిపేట్ పౌడర్ 1 గ్రామును ఒక లీటరు నీటిలో కలిపి పిచకారి చేస్తే ఫలితం ఉంటుందన్నారు.





మినుము ఆకులపై పెను బంక పురుగు

ఈత మొక్కలు... మేకల పాలు

• పెంపకంపై నిర్లక్ష్యం వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు



మొక్కలకు నీళ్లుపడుతున్న గీతకార్మికులు

చేర్యాల: గీతకార్మికుల జీవనోపాధి కోసం ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈతమొక్కల పెంపకానికి చర్యలు తీసుకుంటున్నా క్షేత్రస్థాయిలో ఎక్సైజ్‌శాఖాధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంపై గీత కార్మికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. హరితహారంలో పాల్గొని చిత్తశుద్ధితో పనిచేసేవారిని ప్రోత్సహిస్తూనే నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం మందలిస్తున్నా సీఎం కేసీఆర్ సొంత జిల్లాలోనే బేఖాతరు చేస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రతి గ్రామంలో గౌడసంఘాల సొసైటీలతో పాటు చెరువు, కుంటకట్టలపై ఈతవనాల పెంపకానికి చర్యలు తీసుకోవాలని తెలిపినప్పటికీ బేఖాతరు చేస్తున్నారన్న ఆరోపణలు అధికారులు ఎదుర్కొంటున్నారు. గతేడాది చేర్యాల, కొమురవెల్లి మండలాల్లో వేలాది ఈతమొక్కలు నాటామని చెప్పినా, వాటిలో మూడోవంతుకుపైగా ఎండిపోయాయి. గతనెల 12న చేపట్టిన మూడో విడత హరితహారం కార్యక్రమంలోనూ వేలాదిమొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసినా అమలులో నిర్లక్ష్యం వహిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. ఇందుకు చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామంలో చోటుచేసుకున్న ఘటన నిదర్శనం. కడవేరుగు గ్రామంలో కల్లుగీత పారిశ్రామిక సంఘానికి ప్రభుత్వం కేటాయించిన ఐదెకరాల్లో గతంలో సుమారు 2వేల ఈతమొక్కలు నాటగా సగానికిపైగా ఎండిపోగా మరికొన్ని ఆశించిన స్థాయిలో పెరిగాయి. కానీ ఆ సంఘం పెద్ద నిబంధనలకు విరుద్ధంగా మొక్కలను నేలమట్టం చేసి భూమిని ఇతరులకు కౌలుకు ఇవ్వడంతో గీత కార్మికులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఇటీవల కలెక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లకు ఫిర్యాదు చేశారు. ఈవిషయమై కొద్దిరోజుల క్రితం చేర్యాల తహసీల్దార్ విజయ్‌సాగర్ విచారణ జరిపి సంఘం పెద్దతో పాటు కౌలుదారును మందలించారు. ఆభూమిలో వెంటనే తిరిగి ఈతమొక్కలు నాటించాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. సుమారు రెండు వారాల క్రితం ఈతమొక్కలను సరఫరా చేయించిన ఎక్సైజ్‌శాఖ అధికారులు నాటించడంలో నిర్లక్ష్యం వహిస్తుండడంతో మేకలకు మేతగా మారుతున్నాయి. అడుగు ఎత్తు కూడా లేని మొక్కలు తీసుకురాగా, వర్షాభావ పరిస్థితులకు ఎండముఖం పడుతున్నాయి. దీంతో మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు నీటిని పడుతున్నా పూర్తిస్థాయి ప్రయోజనం లేదని వాపోతున్నారు. తమ జీవనోపాధికి ఉపకరిస్తాయని భావించినా మొక్క దశలోనే కనుమరుగవుతుండడంతో ఆందోళనలో గౌడ కులస్తులు చెందుతున్నారు. వెంటనే గుంతలు తీయించి మొక్కలు నాటించాలని కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని సొసైటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ప్రత్యామ్నాయచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



మేకలు మేసిన ఈత మొక్కలు